


దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 230 | ది. 19-11-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 230 | Date : 19-11-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |


## అంతర్జాతీయ అబాకస్ పోటీలలో రన్నర్ గా నగేష్



**కాకినాడ,నవంబర్ 18 (వార్తాప్రభ) :** ప్రతిష్టాత్మక మైన అంతర్జాతీయ అబాకస్ పోటీలలో కాకినాడ జగన్నాధపురం నారాయణ ఈ టెక్నో స్కూల్ విద్యార్థి కర్రి నగేష్ మూడవ రన్నరప్ గా నిలిచాడు.ఎస్ఐపి అబాకస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన చెన్నై లో జరిగిన పోటీలో 11దేశాలకు సంబంధించి 5700మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగేష్ కు ఎజిఎం శ్రీ రాఘవేంద్ర రావు,జోనల్ కో - ఆర్డినేటర్ సుంకర మూర్తి, ప్రిన్సిపాల్ వీరభద్రరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# న్యూ ఇయర్ ఎక్కడ జరుపుకుంటారో నిర్ణయించుకోండి..!

## తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం





**హైదరాబాద్,నవంబర్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి విధేయత చూపిన తమ 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి (బారాస) నాయకులు దాఖలు చేసిన పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేసినందుకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.స్పీకర్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు పేర్కొంది. జూలైలో భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ ప్రకారం.. అనర్హత ప్రక్రియను పూర్తి చేయడానికి స్పీకర్‌కు మూడు నెలల సమయం ఇచ్చింది. అయితే అధికార కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లపై నిర్ణీత సమయంలోగా నిర్ణయం తీసుకోనందుకు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు ధిక్కార నోటీసు జారీ చేసింది. పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్ (ఖైరతాబాద్), కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్), పోచారం శ్రీనివాస్‌రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకట్‌రావు (భద్రాచలం), ఎం సంజయ్‌కుమార్ (జగిత్యాల్), ఆరెకపూడి గాంధీ (సిరిలింగంపల్లి), టీ ప్రకాష్‌గౌడ్ (రాజేంద్రనగర్), బీ కృష్ణమోహన్‌రెడ్డి (గద్వాల్), గత్తె యాచెర్లరెడ్డి (చేవెళ్ల). స్పీకర్ నిష్క్రియాత్మకత దాని మునుపటి ఉత్తర్వుల కంటే 'ఘోరమైన రకమైన ధిక్కారం' అని భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవై నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. "ఈ అనర్హత పిటిషన్లు వచ్చే వారం నాటికి నిర్ణయించబడాలి లేదా కోర్టు ధిక్కారాన్ని ఎదుర్కోవాలి. ఇది తీవ్ర కోర్టు ధిక్కారమే. నూతన సంవత్సరం సెలబ్రేషన్స్ స్పీకర్ ఎక్కడ జరుపుకోవాలనుకుంటున్నారో ఆయనే నిర్ణయించుకోవాలి." అని ప్రధాన న్యాయమూర్తి గవాయ్ వ్యాఖ్యానించారు. తన కఠినమైన వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు స్పీకర్, ఇతర అధికారులను వ్యక్తిగత హాజరు నుండి ధర్మాసనం మినహాయించింది. విచారణను ముగించడానికి ఎనిమిది వారాల పొడిగింపు కోరుతూ స్పీకర్ కార్యాలయం దాఖలు చేసిన ప్రత్యేక దరఖాస్తుపై కూడా కోర్టు నోటీసు జారీ చేసింది.

**స్పీకర్ కార్యాలయం గడువు పొడిగింపు కోరుతోంది..** స్పీకర్ కార్యాలయం తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, అభిషేక్ సింఘ్వి, న్యాయవాది శ్రావణ్ కుమార్ లు హాజరై, నాలుగు కేసుల్లో విచారణలు ఇప్పటికే పూర్తయ్యాయని, మరో మూడు కేసుల్లో సాక్ష్యాల నమోదు ముగిసిందని వాదించారు. అయితే సిజెఐ ఇలా వ్యాఖ్యానించారు: "దీనిని ముగించి ఉండాలి. ఇది అత్యంత దారుణమైన ధిక్కారం. నూతన సంవత్సరాన్ని ఎక్కడ జరుపుకోవాలో ఆయనే నిర్ణయించుకోవాలి" అని అన్నారు.

**నాలుగు వారాల్లో తదుపరి విచారణ..** ఈ విషయాన్ని సుప్రీంకోర్టు నాలుగు వారాల తర్వాత తదుపరి విచారణకు వాయిదా వేసింది. కోర్టు అసంతృప్తిని స్పీకర్‌కు వ్యక్తిగతంగా తెలియజేస్తానని రోహత్గి ధర్మాసనానికి హామీ ఇచ్చారు. కొత్త కాలక్రమంలో నిర్ణయాలు వెలువడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సత్యసాయి, కడప జిల్లాలకు సీఎం చంద్రబాబు

- సత్యసాయి, కడప జిల్లాలకు సీఎం చంద్రబాబు
- శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు హాజరు
- కడప జిల్లా నుంచి అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల
- అన్నదాత సుఖీభవ రెండో విడతలో 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్ల జమ



**అమరావతి,నవంబర్ 18 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి నేరుగా ఇవాళ సాయంత్రం పుట్టపర్తికి చేరుకోనున్న సీఎం ఈ రాత్రికి అక్కడే బస చేయనున్నారు. రేపు ఉదయం 9.25 నిముషాలకు పుట్టపర్తి విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలకనున్నారు. అక్కడి నుంచి ప్రధాని మోదీతో కలిసి శ్రీసత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. 10 గంటలకు సాయి కుల్వంత్ హాల్లో భగవాన్ శ్రీసత్యసాయి మహా సమాధిని ఇరువురు నేతలు దర్శించుకోనున్నారు. అనంతరం శ్రీసత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించే శతజయంతి ఉత్సవాలకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హాజరు అవుతారు. ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం 1.15 గంటలకు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రికి సీఎం చేరుకోనున్నారు. స్థానికంగా గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సందర్శించి అనంతరం రైతులతో సీఎం ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడే ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగిస్తారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం రెండవ విడతలో రూ.7 వేల చొప్పున 46,85,838 మంది రైతుల ఖాతాలకు రూ.3,135 కోట్లను జమ చేయనుంది. ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన మొదటి విడతగా రూ.7 వేలను ప్రభుత్వం జమ చేసింది. రేపు రెండో విడతగా మరో రూ.7 వేల చొప్పున రైతులకు ప్రభుత్వం జమ చేయనుంది. రెండు విడతల్లో మొత్తంగా రూ.6,309.44 కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం రైతులకు కలుగుతోంది. ఈ కార్యక్రమం అనంతరం స్థానిక కేడర్ తో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం రేపు రాత్రికి అమరావతికి రానున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ప్రజా దర్బార్

## -రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**రామచంద్రపురం,నవంబర్ 18 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం రామచంద్రపురం మంత్రి క్యాంపు కార్యాలయంలో కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్ లో పలు గ్రామాలకు చెందిన వారు పాల్గొని మంత్రి సుభాష్ కు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతీ అర్జీను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాను అందుబాటులో లేని సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయా మండలాల పార్టీ అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసి వైస్ చైర్మన్ దడాల నాగార్జున, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, కూటమి



పార్టీ కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ..?

## నలుగురు ఔట్.. కొత్తగా మరో నలుగురు.. త్వరలోనే..!



**హైదరాబాద్ ,నవంబర్ 18 (వార్తాప్రభ) :** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తోంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గంలో కీలక మార్పులు జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గంలో కీలక మార్పులు చేయబోతున్నారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. డిసెంబర్ మొదటి వారం లోపే ఈ ప్రక్రియ పూర్తికావచ్చని ప్రచారం జరుగుతోంది. పరిపాలనను మెరుగుపరచడానికి, సామాజిక వర్గాల మధ్య సమతుల్యత పాటించడానికి చేసే వ్యూహాత్మక అడుగుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే మూడు సార్లు మంత్రి వర్గ విస్తరణ జరగ్గా.. ఈసారి మంత్రి వర్గంలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నట్లు తెలుస్తోంది.

**బయటకు వెళ్లే మంత్రులు..** మంత్రివర్గం నుంచి దాదాపు నలుగురు మంత్రులు రాజీనామా చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో తీవ్రంగా చర్చ నడుస్తోంది. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేరు ఈ జాబితాలో ప్రధానంగా వినిపిస్తోంది. తన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కడం కోసం ఆయన పదవి నుంచి తప్పుకోవచ్చనే ఊహాగానాలు ఉన్నాయి. రాజగోపాల్ రెడ్డి గత కొంత కాలంగా తనకు మంత్రి పదవి కావాలని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. తనకు మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు గతంలో హామీ ఇచ్చారని రాజగోపాల్ రెడ్డి పదే పదే ప్రస్తావిస్తున్నారు. మిగతా ముగ్గురిలో ఒక మహిళా మంత్రి, ఒక బీసీ మంత్రి, మరొక ఓసీ మంత్రి రాజీనామా చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. కొంతమంది మంత్రుల పనితీరు అంతగా సంతృప్తికరంగా లేకపోవడం.. మరికొందరిపై వ్యక్తిగత వివాదాలు లేదా నియోజకవర్గ సమస్యలు ఉండటం వంటి కారణాల వల్ల ఈ మార్పులు తప్పకపోవచ్చని తెలుస్తోంది. మంత్రి వర్గం నుంచి రాజీనామా చేసే మంత్రుల స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పించడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం పాటించాలనే ఉద్దేశంతో ఉన్నారు.

**కొత్త వారు వీరే..!**

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:** పార్టీ హైకమాండ్ ఇచ్చిన హామీ మేరకు ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. ఇది అసమ్మతిని అదుపు చేసే వ్యూహంలో భాగంగా చెప్పుకోవచ్చు.

**మహేష్ కుమార్ గౌడ్ :** ఈయనకు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఈ మార్పును బీసీ మంత్రి స్థానంలో తీసుకువచ్చే ప్రయత్నంగా చూస్తున్నారు. ప్రస్తుతం మహేశ్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షుడిగా కొనసాగుతుండగా.. పదవి నుంచి తప్పుకోనున్న బీసీ మంత్రి స్థానంలో ఈయనకు అవకాశం ఇవ్వాలని సీఎం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**ఆది శ్రీనివాస్ :** బలమైన బీసీ సామాజికవర్గమైన మున్నూరు కాపు కోటాలో ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈయన వేముల వాడ ఎమ్మెల్యేగా కొనసాగుతూ.. ప్రభుత్వ విప్‌గా ఉన్నారు.

**విజయశాంతి:** ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న విజయశాంతికి మంత్రి పదవి దక్కే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ అధిష్టానం విజయశాంతి పేరును సిఫారసు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

**కీలక శాఖల పంపిణీపై ఆసక్తి...** మంత్రివర్గ విస్తరణ తర్వాత హెూం శాఖ, విద్యా శాఖ వంటి కీలక శాఖలను పూర్తి సమర్థత గల కొత్త మంత్రులకు అప్పగించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్టు సమాచారం. ఈ మార్పుల ద్వారా పరిపాలనలో వేగం పెంచడం, కొత్త పథకాలైన ఇందిరమ్మ ఇంటి పథకం వంటి వాటిని సజావుగా అమలు చేయడం ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రాజకీయ చదరంగంలో ఎవరికి చోటు దక్కుతుంది..

# బిసిల పై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు

- బిసిల జోలికి వచ్చిన ఏ ప్రభుత్వానికి మనుగడ లేదు
- జోగి రమేష్ కుంటుంబానికి సంఘీభావం తెలిపిన వైసిపి రాష్ట్ర బిసి విభాగం



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 18 (వార్తాప్రభ) :** బిసిల పై కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలు చేస్తుందని దుయ్యబట్టారు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి విభాగం నాయకులు. ఇబ్రహీంపట్నం లో మంగళవారం మాజీ మంత్రి జోగి రమేష్ కుంటుంబానికి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి విభాగం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బిసిల జోలికి వచ్చిన ఏ ప్రభుత్వం బతికి బట్ట కట్టినట్టు చరిత్ర లేదన్నారు.బలహీన వర్గాలు నాయకులు జోగి రమేష్ నూ అక్రమ కేసులతో జైలు పాలు చేసినంత మాత్రాన, ఆయన గొంతుక ఆగదు – మా గొంతుకును ఆయన గొంతుకగా రాష్ట్ర ప్రజలకు వినిపిస్తమని అన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు నాయుడు దిట్ట అని, రెడ్ బుక్ రాజ్యాంగ ఎల్లవేళలా సాగదు – న్యాయవస్థల పై నమ్మకం ఉంది, పోరాటం చేస్తామని తెలిపారు.తప్పుడు కేసులతో బిసిల గొంతు నొక్కలనుకోవడంఅవివేకమన్నారు.ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ రాచగోళ్ల రమేష్ యాదవ్, ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, కవురు శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట రమణ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మార్తా శ్రీనివాసరావు, మరియు వివిధ జిల్లాల బిసి సెల్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# పవిత్ర సంగమానికి మరోసారి ఆధ్యాత్మిక శోభ

- రేపు పవిత్ర సంగమంలో కోటి దీపోత్సవం
- కార్తీక మాంసం ముగింపు రోజు కోటి దీపాల వెలుగులు
- కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 18 (వార్తాప్రభ) :** ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద మరో ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. కొండపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కార్యక్రమానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు కార్తీక మాసం చివరి రోజు ఈ నెల 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు పవిత్ర సంగమం వద్ద కోటి దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొండపల్లి పట్టణ, మైలవరం నియోజకవర్గంలోని మహిళలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. మహిళలు ప్రతిఒక్కరూ ఒత్తులు వెలిగించేందుకు పవిత్ర సంగమం వద్ద కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, కౌన్సిలర్ చనమోలు నారాయణ, మహబూబ్ సుభాని, కొత్తపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


## గ్రామ పంచాయితీ కార్యాలయం - తోలుకోడు

## మైలవరం మండలం

### బహిరంగ వేలంపాట కొరకు నోటీసు

**ROCNO 05/2025** **తేది : 15-11-2025.**

మైలవరం మండలం, తోలుకోడు గ్రామ గ్రామ పంచాయితి నందు ఊరి మధ్య చెవిటి చేపల చెరువునకు ది.01-07-2025 నుండి 30-06-2027 వరకు అనగా (2025-2026 సంవత్సరం నుండి 2026-2027 సంవత్సరం వరకు) అనగా రెండు సంవత్సరం లు చేపలు పెంచుకొను లీజు హక్కు పొందుటకు ది.24-11-2025వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ గారైన శ్రీ ఓబులరెడ్డి దుర్గారెడ్డి మరియు శ్రీ డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మైలవరం వారి సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి ఉన్న వారు డిపాజిట్ చెల్లించి వేలం పాట లో పాల్గొనవలసిందిగా తెలియచేయటమైనది. తదుపరి మిగిలిన విషయములు గ్రామ సచివాలయం పని వేళలో సంప్రదించవలసినదిగా కోరటమైనది.

| వ.నెం | అయిటమ్ పేరు | పాట కాల పరిమితి | డిపాజిట్ మొత్తం |
|---|---|---|---|
| 1) | ఊరి మధ్య చెవిటి చేపల చెరువు | 2025-2026 సంవత్సరం నుండి 2026-2027 సంవత్సరం వరకు అనగా (తేది 01-07-2025 నుండి 30-06-2027 | రూ.10000/- |

ఇట్లు

**విన్నకోట దుర్గాప్రసాదరావు**

సెక్రటరీ

తోలుకోడు గ్రామ పంచాయితీ

మైలవరం మండలం ఎన్టీఆర్ జిల్లా


# ఇన్ఫోసిస్ కు ఎంపికైన ఆర్జీయూకేటీ నూజివీడు విద్యార్థినులు



**నూజివీడు,నవంబర్ 18 (వార్తాప్రభ) :** ఆర్జీయూకేటీ- నూజివీడు ఇటీవల ఏపిటా(ఏపీఐటిఏ)తో కలిసి నిర్వహించిన నియామక డ్రైవ్లో 66 మంది బాలికలు ఇన్ఫోసిస్లో ఉద్యోగ అవకాశాలను సాధించి విద్యాసంస్థకు గర్వకారణంగా నిలిచారు. ఈ అసాధారణ విజయము సాంకేతిక రంగంలో మహిళలను ప్రోత్సహించే దిశగా, అలాగే పరిశ్రమ-విద్యాసంస్థల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేసే దిశగా సంస్థ తీసుకుంటున్న కట్టుబాటును ప్రతిబింబిస్తుంది. ఎంపికైన విద్యార్థుల్లో 50 మంది సి.ఎస్.ఇ. విభాగం నుండి, 9 మంది ఈ.సి.ఇ. నుండి, 7 మంది ఈ.ఇ.ఇ. విభాగం నుండి ఉన్నారు. ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ మరియు నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్, పాలనాధికారి డా. బి. లక్ష్మణరావు, అకడమిక్ డీన్ డా. చిరంజీవి, ఫైనాన్స్ ఆఫీసర్ (ఎఫ్ఓ) డా. శ్రీనాథ్, డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ (డి ఎస్ డబ్ల్యు) డా. రాజేష్, డా. దుర్గాభవానిలతో పాటు కెరీర్ డెవలప్మెంట్ & ప్లేస్మెంట్ సెల్ డా. చింతం నాయుడు, సిఎస్ఇ, ఈసీఈ, ఈ.ఈ.ఈ. అధ్యాపకులు ఉదయ్, వినోద్, కనక శ్రావణి, భరత్, శ్రీనివాస్ తదితర అధ్యాపకులు ఎంపికైన విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విద్యార్థుల కృషిని కొనియాడుతూ, ఇలాంటి ప్రముఖ అవకాశాలను కల్పించడంలో అందిస్తున్న నిరంతర సహకారం కోసం ఏపిటా కు కృతజ్ఞతలు తెలిపారు.

# అధైర పడకండి.... మీకు మేమున్నాం... ఆకతాయిలు తోక జాడిస్తే ...తాట తీస్తాం...

- విద్యార్థినీలకు భరోసా ఇస్తున్న చంద్రగిరి పోలీసులు



**చంద్రగిరి,నవంబర్ 18 (వార్తాప్రభ) :** చంద్రగిరి చుట్టుపక్కల గ్రామాల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో విద్యను అభ్యసించేందుకు చంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలకు వస్తుంటారు. అయితే ఉదయం, సాయంత్రం విద్యార్థినిలు కళాశాలలకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు పట్టణంలోని ఆకతాయిలు కళాశాల చుట్టుపక్కల పెద్ద సంఖ్యలో తిరుగుతున్నారని ఫిర్యాదులు రావడంతో చంద్రగిరి పోలీసులు మంగళవారం సాయంత్రం ప్రభుత్వ బాలికల కళాశాల నందు పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎస్ఐ వై. అనిత మాట్లాడుతూ ఆకకాయలు తోక జాడిస్తే తాట తీస్తామంటూ హెచ్చరించారు. విద్యార్థినులు అధైర్య పడకుండా ధైర్యంగా కళాశాలలకు రావచ్చునని ఇకపై ప్రతిరోజు సాయంత్రం కళాశాల ముగిసే సమయానికి బస్టాండ్ కూడలి మరియు కళాశాల చుట్టుపక్కల పోలీసులు గస్తీ నిర్వహిస్తామని ఆమె విద్యార్థులకు ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. విద్యార్థిని ,విద్యార్థులు అన్నా, చెల్లెలు వలె కలిసిమెలిసి ఉండాలని తెలియజేశారు. అలాకాకుండా విద్యార్థులు వేధిస్తే తాటతీస్తామని హెచ్చరించారు.

# నేర్చుకున్న జ్ఞానాన్ని భవిష్యత్తు ఎదుగుదలకు ఉపయోగిద్దాం..





**ఏలూరు,నవంబర్ 18 (వార్తాప్రభ) :** సర్ సిఆర్ రెడ్డి ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో రెండు రోజుల జాతీయ సదస్సు "ఇంటిగ్రేటింగ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇన్ ఫార్మసీ": ఎగ్జిక్యూషన్ అండ్ ఎక్స్ప్లోరేషన్ అనే అంశంపై రెండవ రోజు 15 నవంబర్ 2025 ఉదయం 10 గంటలకి ప్రారంభమైంది. ఇందులో భాగంగా ప్రముఖ స్పీకర్లు అయినా రాజస్థాన్లోని బిట్స్ పిలాని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సందీప్ సుందరయ్యల్ ప్రసంగిస్తూ కొత్త యాంటీ మలేరియాలను గుర్తించడానికి కీమో ఇన్ఫర్మేషన్ అన్వేషణ మరియు అభ్యాసం గూర్చి క్లుప్తంగా వివరించారు. రెండవ స్పీకర్ మిస్టర్ మలాకా అంజన కుమార్ ప్రసంగిస్తూ "పారిశ్రామిక ఆచరణలో నియంత్రణ దృశ్యం మరియు ఆధునిక ఆటోమేషన్ పరిష్కారాలు" అను అంశంలో అద్భుతంగా విద్యార్థులకు వివరించారు. మూడవ వక్త అయినా సి.ఎస్.ఐ.ఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి బోనం ప్రసంగిస్తూ ఇమ్యునో ఇన్ఫర్మేషన్ ఉపయోగించి సార్వత్రిక సూడోమోనాస్ అర్జినోజా వ్యాక్సిన్." మా సంస్థ నిర్వహించనున్న ముగింపు వేడుక మరియు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు ఆశ్రం కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ చేబ్రోలు ప్రసంగిస్తూ కృత్రిమ మేధస్సు రోగ నిర్ధారణ చికిత్స ప్రణాళిక ఔషధాలు అభివృద్ధి ఆసుపత్రి నిర్వహణ వంటి అనేక రంగాలలో వైద్యులకి సహాయకరంగా ఉందని తెలిపారుని. ఈ సదస్సులో భాగంగా నిర్వహించిన ఈ పోస్టర్ఓరల్, ఓరల్ మరియు క్విజ పోటీలలో విజేతగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతులని అందజేశారు. ఈ జాతీయ సదస్సుని పురస్కరించుకొని సి.ఆర్. రెడ్డి ఎడ్యుకేషనల్ సెక్రెటరీ డాక్టర్ ఏం బి ఎస్ వి ప్రసాద్ ప్రసాద్, ఫార్మసీ కాలేజ్ కరెస్పాండెంట్ చలసాని విశ్వనాధరావు (నానాజీ), కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరేంద్రబాబు ని, ఆర్గనైజింగ్ కమిటీని, అందులో భాగమైన అధ్యాపకులని, విద్యార్థి వాలంటీర్లను ముఖ్యంగా 770 రిజిస్ట్రేషన్లు చేసిన రిజిస్ట్రేషన్ కమిటీని ఇందులో 368 మంది రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాల నుండి హాజరయ్యారని అభినందించారు. అలాగే ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వీరందరూ ఈ సదస్సు నుండి పొందిన జ్ఞానాన్ని అనుభవాలను మీ వృత్తి జీవితంలో ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నామన్నారు.

# కష్టాల్లో ఉన్న రెండు కుటుంబాలకు మంత్రి సుభాష్ రూ.45 వేలు సాయం

**అంబాజీపేట,నవంబర్ 18 (వార్తాప్రభ) :** ఇబ్బందుల్లో ఉన్న రెండు కుటుంబాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ. 45 వేలు సహాయం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో కుమారున్ని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న పేద కుటుంబానికి మంత్రి వాసంశెట్టి సుభాష్ మనో ధైర్యం కల్పించి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వెళితే పి గన్నవరం నియోజవర్గం అంబాజీపేట మండలం కముజు వారి లంక గ్రామానికి చెందిన వాసంశెట్టి అప్పారావు కుమారుడు పల్లంశెట్టి ఇటీవల జరిగిన ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. కుమారుని కోల్పోయి తీరని శోకంలో ఉన్న నిరుపేద కుటుంబాన్ని మంత్రి స-ుభాష్ ఓదార్చారు. తక్షణ సహాయంగా రూ.20 వేలు చెక్కును అందజేశారు. ధైర్యంగా ఉండాలని, ఏ కష్టం వచ్చినా తాను ఆదుకుంటానని భరోసా ఇచ్చారు.

**గాయపడిన వ్యక్తికి రూ. 25 వేలు సహాయం..** అంబాజీపేట మండలం రెడ్డివారిలంక పుల్లేటికుర్రు శివారు గ్రామానికి చెందిన రాయుడు సత్యనారాయణను మంత్రి సుభాష్ పరామర్శించి రూ.25 వేలు చెక్కు సహాయంగా అందించారు. గత ఆదివారం అమలాపురంలో జరిగిన శెట్టి బలిజల సమారాధనలో జరిగిన తోపులాటలో గాయపడిన వ్యక్తికి ఈ ఆర్థిక సహాయాన్ని మంత్రి సుభాష్ అందించారు. గత ఆదివారం అమలాపురంలో జరిగిన శెట్టిబలిజ ఉభయ తెలుగు రాష్ట్రాల వన సమారాధనలో సంఘీయులు లక్షలాదిగా తరలి రావడం తెలిసిందే. మంత్రి సుభాష్ వెంట పలువురు నాయకులు ఉన్నారు.



# అర్ధరాత్రి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ ఆకస్మిక తనిఖీ

- దాదాపు 45 నిమిషాలు ఆస్పత్రిలో తిరుగుతూ సమస్యలు, రోగులకు అందుతున్న వైద్యం గురించి ఏం.పి. ఆరా
- రోగులకు, వారి సహాయకులకు తన ఫోన్ నెంబర్ తో కూడిన విజిటింగ్ కార్డు అందజేత




**ఏలూరు, నవంబర్ 18 (వార్తాప్రభ) :** ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం రాత్రి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. రాత్రి 11.30 సమయంలో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దాదాపు 45 నిమిషాలు అన్ని విభాగాలను కలియ తిరిగి పలువురు రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పలువురు రోగులకు, వారి సహాయకులకు తన ఫోన్ నెంబర్ తో కూడిన విజిటింగ్ కార్డును స్వయంగా ఇచ్చిన ఎంపీ.. సరైన వైద్యం అందకపోయినా, ఆసుపత్రిలో ఏదైనా ఇబ్బందులు ఉన్నదైనా లేదా వారు అందరి ముందు చెప్పుకోలేని సమస్యలను తనకు నేరుగా కాల్ చేసి చెప్పాలని సూచించారు. ఐసీయూ, అత్యవసర విభాగం, జనరల్ వార్డ్ మరియు మహిళా ప్రసూతి ఆసుపత్రిలో పిల్లలకు మరియు తల్లులకు అందుతున్న సేవలను పరిశీలించిన ఎంపీ రాత్రి డ్యూటీ రిజిస్టర్ తనిఖీ చేసి, విధుల్లో ఉన్న డాక్టర్లు, ఇతర ఆసుపత్రి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు అందించే మెడిసిన్స్ తనిఖీ చేసారు. డ్యూటీ లో ఉన్న వైద్యులు, నర్సులతో మాట్లాడుతు వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరతను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు నర్సింగ్ సిబ్బంది. ప్రభుత్వంతో, ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి సిబ్బంది కొరత తొలగించేందుకు ప్రయత్నిస్తానని ఎంపీ వారికి హామీ ఇచ్చారు.

# కైలాసనాధుని సన్నిధిలో ముగిసిన కార్తీక వన సమారాధన పూజలు





**విస్సన్నపేట,నవంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలోని పుట్రేల గ్రామంలో శ్రీ ఉమాదేవి సమేత ఆకేశ్వర స్వామి వారి (శివాలయం) ఆలయం శివపరివార ప్రమధ గణ శిఖర పునః ప్రతిష్ట అనంతరం తొలిసారి స్వామి సన్నిధిలో వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు. కలియుగ కైలాసధామం గా విరాజిల్లే పుట్రేల గ్రామంలో ముహూర్తంలో పచ్చని తోరణాలతో మంగళ వాయిద్యాలతో వేద పండితుల మంత్ర ఉచ్చరణల మధ్య గణపతి పూజతో మొదలుకొని పుణ్యాహవాచనం, పంచగవ్య పాసన, దీక్షాధారణ అఖండ దీపారాధన యాగశాల ప్రవేశం, గోపూజ, పంచగవ్య స్వపనం, తీర్థ ప్రసాద వినియోగం మండప పూజలు గణపతి పూజ దేవతా పుణ్యావాసనం, గర్తాన్యాసం, బీజన్యాసం, ధాతున్యాసం ప్రతిష్టా కార్యక్రమాన్ని నాడు భక్తుల సమక్షంలో నిర్వహించిన తరువాత ప్రప్రథమంగా నేడు వన సమారాధన కార్యక్రమం స్వామివారికి పూజలు నిర్వహించడం సంతోషకరంగా ఉన్నది అన్నారు. వందలాది మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాదాలు అందుకున్నారు.

# ముక్కంటి లక్ష బిల్వార్చన కార్యక్రమానికి పోటెత్తిన భక్తులు



**విస్సన్నపేట,నవంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయంలో బహుళ చతుర్దశి( మాస శివరాత్రి) మంగళవారం కార్తీక మాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం మహన్యాస పూర్వక ఏకాదశి ఉదయం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, కుంకుమార్చన,మహా హారతి, మహా మంత్రపుష్పం తదితర కార్యక్రమాలకు భక్తులు తరలివచ్చి కనులారా వీక్షించి భక్తితో స్వామిని సేవించి ప్రార్థించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో పేద విద్యార్థికి 7,500-/ ఆర్థిక సహాయం




**హనుమాన్ జంక్షన్,నవంబర్ 18 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదవిద్యార్థికి ఆర్థిక సహకారం అందించినట్లు మానవతా స్టేట్ కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరవు తెలిపారు. మానవతా హనుమాన్ జంక్షన్ కార్యాలయం లో మంగళవారం హనుమాన్ జంక్షన్ కు చెందిన గుండిమెడ రాంబాబు కుమారుడు దినేష్ ఏలూరు సి ఆర్ ఆర్ కాలేజీలో ఎమ్మెస్సీ రెండవ సంవత్సరం.చదువుతు న్నాడు. ఆ విద్యార్థికి 7,500 -/ వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బాణాల నరసింహారావు, కృష్ణాజిల్లా కార్యదర్శి జన్యావుల వీర వెంకట సత్యనారాయణ,కార్యదర్శి పాబోలు గణేష్ బాబు ,ట్రెజరర్ ఘంటా ఇందిరాదేవి, కన్వీనర్ ఘంటా సత్యనారాయణ, డైరెక్టర్లు వేగిరెడ్డి సూర్యనారాయణ,వడ్డి రాజేశ్వరరావు, కొట్నాని రామచంద్ర రావు, పి.వి,చలం,కూరెళ్ళ సుబ్బాచారి,కార్యవర్గ సభ్యులు నారగాని కొండలరావు, గూడపాటి జయరామచంద్రరావు పాల్గొన్నారు.

# శ్రీ మారెమ్మ తల్లి ఆలయ నూతన చైర్మన్ టి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం





**విస్సన్నపేట,నవంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పుట్రేల మారేమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ గా తెర్ల శ్రీనివాసరావు కూటమి సభ్యుల సంబరాల మధ్య ప్రమాణ స్వీకారం నిర్వహించారు. దేవస్థానం ఈవో దుర్గాప్రసాద్ గన్నవరం గ్రూప్ దేవస్థానాల ఇన్స్పెక్టర్ కె వి అనురాధ పాలకపక్ష సభ్యులచే ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు సంవత్సరాలు పదవీకాలం ఉంటుందని అని చెప్పారు . ప్రమాణ స్వీకారం అనంతరం టి శ్రీనివాసరావు ఎండోమెంట్ అధికారి చేతుల మీదుగా చార్జి తీసుకొని తొలి సంతకం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ గిరిబాబు, మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, గ్రామ పార్టీ పుట్టేల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అడిగే శ్రీనివాసరావు బ్రదర్ ధనుంజయులు ప్రత్యేక అభినందనలను నూతన కార్యవర్గానికి తెలియజేశారు. ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటెటీ సుబ్రహ్మణ్యేశ్వరరావు అందరికీ పట్టు శాలువాలతో సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో ఘన సన్మానాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు మాట్లాడుతూ పెద్ద తిరుపతి వెంకన్న స్వామి బోర్డు సభ్యులలో ఏడు రాష్ట్రాల నుండి నియామకం జరుగుతుందని విజయవాడ కనకదుర్గమ్మ కు బయట జిల్లాల నుండి కూడా నియామకం జరుగుతోందని మన పుట్రెల మారమ్మ తల్లి దేవాలయ విషయంలో కూడా గ్రామ పరిధి కాకుండా మండల పరిధిలో అన్ని గ్రామాల నుండి కార్యవర్గ సభ్యులుగా చేరేందుకు అమ్మవారికి సేవ చేసుకునే అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై స్థానిక నాయకులు సున్నితంగా త్రోసిపుచ్చుతు దేవాలయ అభివృద్ధి విషయంలో అందరి సహకారం కావాలని కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం ముగ్గురమ్మల మూలపుటమ్మ మన మారెమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉంటాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్రెల నాయకులు కృష్ణారెడ్డి వాసు బాబు, కలగర లక్ష్మీపురం టిడిపి పెద్దలు గరిమెళ్ళ భాస్కరరావు, వల్లభనేని వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు( డాబా శ్రీను) కలగర నాయకులు టీ చెన్నారావు, జనసేన సీనియర్ నాయకులు యాసిన్, కిషోర్, తెల్ల దేవరపల్లి సహకార సంఘం అధ్యక్షులు వీరమాచినేని కృష్ణ ప్రసాద్, తాత కుంట్ల గ్రామ టిడిపి అధ్యక్షులు పులపాక శ్రీనివాసరావు, మండల నాయకులు ఆకుల సత్యనారాయణ, తెలుగు యువత ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, మండల యూత్ సీనియర్ నాయకులు కిలారి అప్పారావు, పుట్రెల యూత్ నాయకులు బెజవాడ నాని, తాతకుంట్ల నాయకులు సాంబశివరావు రంగారావు, విస్సన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, ఏ మల్లి, కమతం సురేష్ బీసీ నాయకులు పలకాన్ని మాధవ, దాయక నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# ప్రవంతి చారిటబుల్ ట్రస్ట్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బాపులపాడు లో 20 న ఉచిత పశు వైద్య శిబిరం





**హనుమాన్ జంక్షన్,నవంబర్ 18 (వార్తాప్రభ) :** బాపులపాడు పశు వైద్యశాలలో 20 వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు పశుసంవర్ధక శాఖ మరియు ప్రవంతి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం నిర్వహించనున్నట్లు బాపులపాడు పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మన్నే ప్రమీలారాణి తెలిపారు.ఈ పశు వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున పరిసర ప్రాంత రైతుసోదరులు మరియు పెంపుడు జంతువుల యజమానులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రవంతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత సత్య ప్రసాద్ మరియు డాక్టర్ ప్రమీలారాణి కోరారు.

# గుడివాడ క్షత్రియ సేవా సమితి నూతన కార్యవర్గం






**గుడివాడ,నవంబర్ 18 (వార్తాప్రభ) :**గుడివాడ క్షత్రియ సేవా సమితి స్థానిక బైపాస్ రోడ్ ముదునూరి సూరిబాబు కాంప్లెక్స్ లో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో సమితి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు. కోసూరి రవిరాజు అధ్యక్షునిగా కార్యదర్శిగా దళపతిరావు దామోదర రాజు, గౌరవ అధ్యక్షులుగా కనుమూరి భాస్కరరాజు (కేబీఆర్), గౌరవ సలహాదారుగా గాదిరాజు జగ్గరాజు, కోశాధికారిగా కుచ్చర్లపాటి శ్రీనివాసరాజు (వాసు), ముఖ్య సలహాదారులుగా 1 ముదునూరి సూర్యనారాయణ రాజు (సూరిబాబు), 2 రుద్రరాజు విజయ్ కుమార్ రాజు, ఉపాధ్యక్షులుగా సాగిరాజు ఉదయభాస్కరరాజు, వర్కింగ్ సెక్రటరీగా సాగిరాజు విజయ రంగరాజు, సమితి సమావేశాల పరిచయకర్తగా ఎంపీ రాజును అదే విధంగా పదిమంది కార్యవర్గ సభ్యులతో కమిటీ ఆవిర్భావం జరిగింది.

# జాతీయస్థాయి అవార్డు అందుకున్న కలెక్టర్ హిమాన్షు శుక్ల

- దేశస్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు



**నెల్లూరు,నవంబర్ 18 (వార్తాప్రభ) :** దేశ స్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందింది. జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుతో పాటు జల సంరక్షణలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నేతృత్వంలో అధికారుల పనితీరుకు జాతీయస్థాయిలో అవార్డు లభించింది. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జాతీయస్థాయి అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని కూడా అవార్డు స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. 5502 జల సంరక్షణ పనులు సమర్ధవంతంగా చేపట్టినందుకు జాతీయస్థాయిలో అవార్డు నీటి సంరక్షణ కార్యక్రమాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన నెల్లూరు జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ జన్ భగీదారి 1.0 జాతీయస్థాయి అవార్డు లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసినందుకు, నీటి భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం నీటి సంరక్షణ సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యంలో సౌత్ జోన్ లో జిల్లాకు ఈ పురస్కారం లభించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద ఫారం పాండ్లు 856.. ఇంకుడు గుంటలు 3,495... ఊట చెరువులు 112... చెక్ డ్యాములు 166.. డగౌట్ పాండ్లు.. వాటర్ హార్వెస్టింగ్ పాండ్లు 512... రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు 54...రింగ్ ట్రెంచులు 12.. సరిహద్దు కందకాలు 34.. నీటి నిల్వ కందకాలు 14.. చెరువుల పూడికతీత పనులు 247 .. మొత్తం 5,502 భూగర్భ జలాల రీఛార్జ్ పనులు చేపట్టడం ద్వారా ఈ అవార్డును సాధించారు. జల్ సంచయ్ జన్ భగీదారి అంటే ప్రభుత్వ యంత్రాంగం సమష్టిగా పనిచేసి ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, భవిష్య త్తు తరాల కోసం నీటి భద్రతను కాపాడడానికి నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యంగా జరిగిన ఈ కార్యక్రమాల ద్వారా వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్, నీటి కొరత నివారణ, ప్రజల్లో నీటి ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం జరిగింది.

# అభయాంజనేయస్వామి ఆలయం వద్ద 350 మంది భక్తులకు అన్న సమారాధన



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 18 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా ప్రతి మంగళ వారం 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కానుమోలు కు చెందిన డాకుమెంట్ రైటర్ నరహరశెట్టి గంగాధరరావు,వెంకట రంగనాయకమ్మ దంపతులు సహకారం అందించారు. ఈ సందర్భంగా గంగాధరరావు దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ సాంప్రదాయం ప్రకారం సన్మానించారు. దేవాలయానికి పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో పితాని తారకేశ్వరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, సేవా బృంద సభ్యులు పాల్గొని సేవలు అందించారు.

# నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చిన ఫ్రీజర్..



**నూజివీడు,నవంబర్ 18 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఎంపీ లాడ్స్ నుండి మార్చురీకి డబుల్ ఫ్రీజర్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీ పద్మజారాణి మాట్లాడుతూ ఏలూరు లోక్ సభ సభ్యులు పుట్ట మహేష్ యాదవ్ ఇచ్చిన హామీ మేరకు ఎంపీ లాడ్స్ నుండి మార్చురీకి డబుల్ ఫ్రీజర్ ను అందించినట్లు చెప్పారు. ఫ్రీజర్ ఇన్స్టాలేషన్ చేయడంతో అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇప్పటివరకు మృతదేహాలను ఉంచేందుకు ఫ్రీజర్ లేకపోవడంతో నియోజకవర్గంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఫ్రీజర్ ఇన్స్టాలేషన్ చేయడంతో ఇబ్బందులు తొలగి, పేద కుటుంబాలలోని వారికి సౌకర్యంగా ఉంటుందని పలువురు సామాజికవేత్తలు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కౌతవరం పిహెచ్‌సిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాము



**గుడివాడ,నవంబర్ 18 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తనిఖీ చేశారు. ముందుగా ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ పరిశీలించిన ఎమ్మెల్యే, ల్యాబ్, ఫార్మసీ, ఇతర విభాగాల ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాల వివరాలను వైద్యులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. వైద్యరంగ అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజలకు ఆరోగ్య భద్రతను కల్పించేలా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు వైద్య సేవలు అందించడంలో, వైద్యులు సిబ్బంది సేవ దృక్పథంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, మల్లిపెద్ది సుబ్రమణ్యం, అడుసుమిల్లి శివ రాజేష్, నాగన్న, కె.నాంజి, జోజి, సాంబయ్య, డా॥ బి. శ్రావ్య, డా॥ దుర్గ మాధవి, సూపర్వైజర్లు ఎంపిహెచ్‌వో ప్రకాశ్, ఉలుసు ఉమా, భాగ్యలక్ష్మి మరియు ఏ.ఎన్.ఎం. లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందమే లక్ష్యం!!

- సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్
- ప్రజల ఆలోచనకు అనుగుణంగా ప్రజాపాలన
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ నిరుపేద కుటుంబాలకు అండ
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందమే లక్ష్యం అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 433 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వహస్తాలతో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అని తెలిపారు. ప్రజల ఆలోచనకు అనుగుణంగా ప్రజాపాలన సాగిస్తున్నామని అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ నిరుపేద కుటుంబాలకు అండ అని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను సైతం అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు, ఎక్కడ, ఎలా అవసరం వచ్చినా తనను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.

## సర్దార్ పటేల్ నగర్ లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం...



**కూకట్ పల్లి, నవంబర్18(వార్తా ప్రభ)** బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెట్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ సర్దార్ పటేల్ నగర్ సాయిబాబా చౌదరి కార్యాలయంలో మంగళవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ స్క్రీనింగ్ శిబిరంలో సుమారు 250 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేశారు. సుమారుగా పదిమందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించి, క్యాన్సర్ పట్ల అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని ఈ క్యాన్సర్ పరీక్ష భయంతో కాకుండా బాధ్యతతో ప్రతి ఒక్క వ్యక్తి చేయించుకోవాలని నిర్వాహకులు సాయిబాబు చౌదరి తెలియజేశారు. గత నెల17వ తారీఖున జరిగిన క్యాంపులో 300 మంది సుమారుగా టెస్ట్ చేయించుకుంటే దానిలో పదిమందికి క్యాన్సర్ లక్షణాలున్నట్లు నిర్ధారించడం జరిగిందనీ మన తినే తిండివల్ల పీల్చే గాలి వల్ల క్యాన్సర్ వచ్చిన అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గమనించి రాబోయే రోజుల్లో కూడా ఎక్కువగా క్యాన్సర్ అవగాహన క్యాంపులు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బసవతారకం హాస్పిటల్ డాక్టర్స్ డా. ప్రవళిక, జ్యోతి, మన్విత, అరవింద్, లక్ష్మణ్,లైన్స్ రేఖ, ప్రతిభ,సత్య, వర్ధిని, నవీన్ కాజా, దత్తు,త్రినాధ్, సురేష్,రత్నాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం - ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ నవంబర్ 18, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ 125 - గాజులరామారం డివిజన్ "ఎయిరో నగర్" కాలనీలో మంగళవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా పార్కుల అభివృద్ధి, అంతర్గత రోడ్ల మరమ్మత్తులతో పాటు మౌలిక వసతుల కల్పనపై విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తూ గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా "ఎయిరో నగర్" అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు హనుమంతరావు, మాజీ వార్డు సభ్యులు అంజన్ గౌడ్, అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అంజన్ గౌడ్, నాయకులు ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, బోయిని మహేష్, ప్రసాద్, గౌస్, శ్రవణ్, మహిళా నాయకురాలు మామి, ఎయిరో నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి.రాజగోపాల్, కోశాధికారి కె.సాయి ప్రసాద్, డైరెక్టర్లు ఏసీఎస్ రావు, ఉమారాణి, కాలనీ వాసులు సుబ్బు యార్లగడ్డ, వివిధ శాఖల అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మహిళా సంఘాల.పాత్ర కీలకం- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ నవంబర్ 18 (వార్తాప్రభ)**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మహిళా సంఘాల సభ్యులతో, మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్ రావు,మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం డబ్బులు లేకుంటే మహిళ సంఘాల నుంచి కొంత డబ్బులు అందించే బాధ్యత మహిళా సంఘాల సభ్యులపై ఉందని అన్నారు.బైట ఉద్యోగాలు లేక ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారని,అందుచేతనే ఉద్యోగం వచ్చిన మీరు విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నిరుపేదలు ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎలాంటి రాజకీయాలు లేకుండా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా అబివృద్ధి కోసం తాను ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లను ఎన్నోసార్లు కలిసి సమస్యలను విన్నవించడం జరిగిందని వివరించారు.

# సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ ఎల్పిజి వినియోగదారులు ప్రతి ఒక్కరు (ఈ కేవైసీ) చేసుకోవాలి

**సివిల్ సప్లయ్స్ కొత్తగూడెం మేనేజర్ ఎం ఏ. అలీం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, హెచ్.పీ గ్యాస్ (టీ ఎస్ సి ఎస్ సి ఎల్)కొత్తగూడెం గృహ ఎల్పిజి వినియోగదారులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ డబ్బులు పొందాలనుకుంటే, తప్పనిసరిగా బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణను ( ఈ కేవైసీ) పూర్తిచేయాలని సివిల్ సప్లయ్స్ కొత్తగూడెం మేనేజర్ ఎం ఏ. అలీం ఒక ప్రకటన తెలిపారు ఈ క్రింది పద్ధతులలో దేనిద్వారానైనా ఉచితముగా బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ ను ( ఈ కేవైసీ) చేసుకొనగలరు 1. స్వీయ బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ ( ఈ కేవైసీ ) హెచ్పి పే)మరియు (ఆధార్) ఆప్ ద్వారా డౌన్లోడ్ చేసుకొని మీ యొక్క మొబైల్ యాప్ ద్వారా స్వీయ బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణను చేసుకొనగలరు అన్నారు 2. మీ ఇంటికి తెచ్చే గ్యాస్ డెలివరీ బాయ్ డెలివరీ ద్వారా బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ (ఈ కేవైసీ)ఈ చేసుకొనగలరు. సివిల్ సప్లయ్స్ కొత్తగూడెం ఎల్పిజీ సెంటర్ పరిధిలోగల వినియోగదారులకు కొంతమంది హెచ్పిగ్యాస్ వినియోగదారులు చనిపోవడం వలన వారి యొక్క (ఈ కేవైసీ) చేయటానికి వీలు లేదు కావున చనిపోయిన వినియోగదారులు చాలా రోజులు అయినను ఇప్పటివరకు కూడా వారి యొక్క కుటుంబ సభ్యులలో ఒకరు పేరు మీద మార్చుకోవలసి ఉంటుంది కానీ ఇప్పటివరకు చాలామంది వినియోగదారులు చనిపోయిన తర్వాత కూడా వారి వారసులు పేరు మీద గ్యాస్ కనెక్షన్ మార్చుకోలేదు అటువంటి చనిపోయిన వినియోగదారులకు ( ఈ కేవైసీ ) కుదరదని అన్నారు కొందరు వినియోగదారులు గ్యాస్ కనెక్షన్ కొరకు ఇచ్చినటువంటి అడ్రస్ లో కూడా చాలాకాలంగా వారి అడ్రస్ లో ఉండటం లేదు మరియు గడిచిన ఆరు నెలల ఎటువంటి గ్యాస్ వినియోగము కూడా చేయటం లేదు, అటువంటి వినియోగదారుల బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణను చాలా వరకు పెండింగ్ లో ఉన్నదని, వారి యొక్క వివరములు సివిల్ సప్లయ్స్ కార్యాలయము నోటీసు బోర్డు యందు ఉన్నదని మంగళవారం నుండి అభ్యంతరములు ఉన్నచో తెలియజేయగలరని ఏడు రోజుల తర్వాత నోటీసు బోర్డులో ఉంటుందని కన్స్యూమర్ నెంబర్లను తాత్కాలికంగా హెూల్డ్ చేయబడునాని ఎవరైతే వినియోగదారులు ఇప్పటివరకు ఇకేవైసీ చేసుకోలేదు వారు తప్పనిసరిగా పైన తెలిపిన పద్ధతిలో ఈ కేవైసీ పూర్తి చేసుకోగలరని లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడి శాశ్వతముగా చెల్లించబడదు అన్నారు. మా సివిల్ సప్లయ్స్ కొత్తగూడెం డెలివరీ బాయ్ మీ ఇంటి వద్దకు వచ్చి (ఈ కేవైసీ) వివరములు అడిగినప్పుడు మా కార్యాలయం సిబ్బందికి సహకరించి మీ పూర్తి చేసుకోగలరని మనవి చేస్తున్నాను ఉన్నారు మరిన్ని వివరాలకోసం, హెచ్ పి గ్యాస్ కార్యాలయం : 08744 242340 ను సంప్రదించండి తెలిపారు

# చెడు అలవాట్లకు దూరంగా ఉండండి!!

- ఉజ్వల భవిష్యత్తుపై ఫోకస్ చేయండి
- డ్రగ్స్ నివారణలో విద్యార్థులు భాగస్వాములు కావాలి
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాంబశివరావు



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**చెడు అలవాట్లకు దూరంగా ఉండండి అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాంబశివరావు విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, సిబ్బంది మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులందరితో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాంబశివరావు మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల జోలికి పోమని, తమ పరిసరాల్లో మాదకద్రవ్యాల వినియోగం జరిగితే పోలీసు యంత్రాంగానికి సమాచారం ఇచ్చి సమాజ రక్షణకు తోడ్పడుతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...... ప్రతి విద్యార్థి కూడా ఉజ్వల భవిష్యత్తుపై ఫోకస్ చేయాలని, డ్రగ్స్, గంజాయి నివారణలో భాగస్వాములు కావాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# త్వరలో భద్రాద్రి కొత్తగూడెంకు సీఎం రాక

- కొత్తగూడెం లో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రారంభోత్సవానికి రండి
- సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఆహ్వానం
- డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు
- పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు.మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు అధికారికంగా ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన సీఎం ఖచ్చితంగా జిల్లా పర్యటనకు వస్తానని పేర్కొన్నారు.

**డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు** మంత్రి తుమ్మల ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ స్పందిస్తూ డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టొచ్చు. అనుకూలమైన రోజు నిర్ణయించుకుని తెలియజేస్తానని సూచించారు.దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారైంది.

**ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని ఆదేశం**సీఎం రానున్న విషయం ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల, విద్య శాఖ సెక్రటరీ శ్రీధర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలకు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్డు, వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని,భద్రత విషయాల్లో లోపాలు లేకుండా పోలీసు శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. అతిథుల నిర్వహణ, వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల సూచించారు. విశ్వవిద్యాలయ భవనాలు, ల్యాబ్లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారుదేశానికే ప్రత్యేక గుర్తింపునిచ్చే వర్సిటీ కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రి తుమ్మల తెలిపారు.300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీ, ఇప్పటికే ఆధునిక ల్యాబ్లు, పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులతో నిర్మించారు.మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్** మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా అభివృద్ధికి తనదైన శైలిలో పని చేస్తున్న తుమ్మల కృషికి ప్రజలు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలియజేస్తున్నారు.యువతకు ఉపాధి - జిల్లాకు అభివృద్ధి వర్సిటీ ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు,యువతకు పరిశోధనా, ఉపాధి అవకాశాలు,కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. జిల్లాలో విద్య%-%పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# హైదరాబాద్

## మల్లికార్జున్ నగర్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో వైద్య శిబిరం



**హైదరాబాద్ నవంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మల్కాజ్ గిరి వెస్ట్ సమితి ఆధ్వర్యంలో మల్లికార్జున్ నగర్ లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. చిన్నారులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఏక లవ్య నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రాధతో పాటు ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, మనోరమ, శ్రీనివాస్ గౌడ్, ఏ.వి స్వామి శంకర్ రావు , లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పిక్కలు పీకుతున్న కుక్కలు!!

- భయం భయంగా వాకింగ్ చేస్తున్న ప్రజలు
- జే.ఎన్. స్టేడియంను కబ్జా చేసిన గ్రామ సింహాలు
- సింగరేణి, మున్సిపల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్




**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని సింగరేణి జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో కొన్ని రోజులుగా వీధి కుక్కలు ప్రజలపై దాడులు చేసి గాయ పరుస్తున్నాయి. ఉదయం, సాయంత్రం అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా ఆరోగ్యం పొందడం కోసం ప్రజలు నిత్యం వాకింగ్, రన్నింగ్ చేస్తుంటారు. అయితే స్టేడియంను కబ్జా చేసిన గ్రామ సింహాలు ఎవరినీ వదిలిపెట్టడం లేదు. బౌ బౌ అని మొరుగుతూ, వెంటపడుతూ, పిక్కలు పీకుతున్నాయి. వృద్ధులు, మహిళలు, చిన్నారులు స్టేడియంకు రావాలంటేనే జంకుతున్నారు. భయం భయంగా వాకింగ్ చేస్తున్న ప్రజలు వీటి సంతతి పెరగకుండా చర్యలు చేపట్టాల్సిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు చేస్తున్నారు. సింగరేణి, రామగుండం నగరపాలక సంస్థ అధికారులు ఇప్పటికైనా స్పందించి కుక్కల బెడద నుంచి కాపాడాలని ప్రజలు, వాకర్లు డిమాండ్ చేస్తున్నారు.

## డ్రగ్స్ రహిత దేశం కోసమే నషా ముక్త్ భారత్!!

- యువత దేశానికి శక్తి
- మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం
- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**డ్రగ్స్ రహిత దేశం కోసమే నషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ప్రభుత్వం కొనసాగిస్తున్నదని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ మేరకు మంగళవారం సిపి కార్యాలయంలో నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశంలోని విద్యార్థులు, యువత బంగారు భవిష్యత్తును మాదక ద్రవ్యాలు నాశనం చేస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి యువత శక్తి నవభారత నిర్మాణంలో అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి అని యువతకు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి నాగేంద్ర, ఏవో శ్రీనివాస్, వివిధ విభాగాల ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు రక్షణ కల్పించాలి

- ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి
- తీర్మానించిన మేడ్చల్ జిల్లా కమిటీ





**కూకట్ పల్లి, నవంబర్18(వార్తా ప్రభ):**ప్రైవేటు పాఠశాలల నిర్వహకులపై బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్న వారి నుంచి పాఠశాలల నిర్వాహకులకు రక్షణ కల్పించాలని తెలంగాణ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని విఐపి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మేడ్చల్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో వరంగల్ జిల్లాలో పిడిఎస్ యూ నాయకులు పాఠశాల యాజమాన్యంపై బౌతిక దాడులకు దిగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా తరుచుగా జరుగుతూనే ఉన్నాయని ఆందేళన వ్యక్తం చేశారు. కులసంఘాలు, విద్యార్థి సంఘాలు, జేఏసీలు, రాజకీయ పార్టీల అనుబంద సంఘాలు అంటూ ఇలా నిత్యం ప్రతి పాఠశాల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తూనే ఉన్నారని అన్నారు. ఇలాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు బడ్జెట్ పాఠశాలలు విద్యాబుద్దులు నేర్పిస్తున్నాయని గుర్తు చేశారు. సేవే పరమావధిగా నిర్వహిస్తున్న పాఠశాలలను రక్షణ కరువైందని వాపోయారు. ట్రస్మా రాష్ట్ర కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబందనల మేరకు పాఠశాలల నిర్వహణ కోసం సంఘం తగిన సలహాలు సూచనలను అందిస్తుందని తెలిపారు. ఇఎస్ ఐ, పిఎఫ్, ప్రొఫెషనల్ టాక్స్ తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా అంశాలపై రాష్ట్ర కమిటి ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, అధికార ప్రతినిధి రాంచందర్, సత్యారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు లతో పాటు జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష,కార్యదర్శులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

**ట్రస్మా మేడ్చల్ జిల్లా నూతన కమిటి** తెలంగాణ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, కె.ఆంజనేయులు, కె.శ్రీనివాస్‌లు, ఎస్.సోమశేఖర్, ధనలక్ష్మి, ఎస్.అశోక్‌రెడ్డి, మథ్యూ జోసఫ్, తాజోద్దీన్, స్వరూప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బిర్రు ఆంజనేయులు, కార్యనిర్వహక కార్యదర్శులుగా సిహెచ్ నర్సింహులు, ఎస్.ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా వీరన్న, జి.మన్‌మోహన్‌రావు, ఎం.సాయిగణేష్, జి.విజయ్ భాస్కర్‌రెడ్డి, టి.లిథియా, సి.శ్రీనివాస్ రెడ్డి, కెవిఎన్ రెడ్డి, ఈ.దశరథ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులుగా సిహెచ్ మహేందర్‌రెడ్డి, ఎస్.చంద్రశేఖర్, ఆనంద్, మల్లిఖార్జున్ రెడ్డి, జితేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, శ్రీనాథ్‌రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఘనంగా అనురాగ్ విద్యార్థుల కార్తీక వనభోజనాలు










**కాప్రా, నవంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** యెల్లారెడ్డి గూడ లో కల "అనురాగ్ ప్రత్యేక మానసిక దివ్యాంగుల పాఠశాల"లో కార్తీక వనభోజనం కార్యక్రమమును నిర్వహిచారు. ఉదయం 9.30 నిముషములకు విద్యార్థులు మరియు సిబ్బంది రెండు ప్రత్యేక బస్సులలో బయలు దేరి కీసర గుట్టకు చేరుకున్నారు. అత్యంత పవిత్రమైన శ్రీ రామ లింగేశ్వర స్వామి వారిని ప్రత్యేక అనుమతితో టీచర్స్ దర్శించుకున్నారు. తదుపరి సమీప ప్రాంగణంలో వున్న పార్క్ నందు అందరు కొద్దీ సమయము పచ్చని చెట్ల మధ్య గడిపారు. ఈ కార్యక్రమమునకు విశ్రాంత ఐ టి సి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ఇ వి అతిథిగా పాల్గొని అందరికి స్నాక్స్అందించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ కార్తీక వనభోజనం, అనునది పవిత్ర కార్తీక మాసంలో జరుపుకునే పవిత్ర సామూహిక వనభోజనం, ప్రకృతికి మరియు ఆధ్యాత్మికతకు మధ్య ఉన్న లోతైన సంబంధాన్నిమరియు అనుబంధాన్ని మనకు గుర్తు చేస్తుందని అన్నారు. ప్రకృతిలో సరళమైన, సాత్విక భోజనాన్ని అందరితో కలిసి పంచుకోవడం ద్వారా, సమాజములో ఐక్యతను తెలియ చేస్తుందని అన్నారు. గాలిని పరిశుద్ధి చేసి పరిశుభ్రమయిన ఆక్సిజన్ అందించే చెట్ల మధ్య కిల కిల పాడే పక్షులమధ్య మరియు మనందరినీ పోషించే భూమిని మనం అందరమూ గౌరవిస్తూ జరుపుకొనే కార్యక్రమమే ఈ సామూహిక కార్యక్రమాల ఉద్దేశమని డాక్టర్ రామ్ తెలిపారు. మధ్యాహ్నం 12.00 గంటలకు ప్రత్యేక సాత్విక శాకాహార భోజనంలోఅందరు పాల్గొన్నారు. భోజనాల అనంతరము ప్రత్యేక పిల్లలు సాయంత్రం 3.00 గంటల వరకు వివిధ ఆట పాటలతో ఉత్సాహంగా గడిపారు. 3.30.ని లకు అందరికి రెఫ్రెషమెంట్స్ ని అందించిన పిదప వారి వారి బస్సులయందు పాటలతో డాన్స్ లతో అందరు పిల్లలు 4. 00 గంటల అనురాగ్ చేరుకున్నారు. ఇటువంటి కార్యకమాల వల్ల ప్రత్యేక పిల్లలలో సోషల్ స్కిల్స్ ను పెంపొందించవచ్చునని బిందు తెలిపారు. ఈ కార్యక్రమములో టీచర్స్, కేర్ టెకెర్స్, పేరెంట్స్, మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు. చివరగా అందరికి స్నాక్స్ మరియు జ్యూస్ అందించి కార్యక్రమమును విజయవంతముచేసినందులకు డాక్టర్ రామ్ ధన్యవాదములు తెలిపారు.

## "విన్నీ భాయ్" కిచెన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 18, (వార్తాప్రభ)** : కూకట్ పల్లి అల్విన్ కాలనీ ఫేజ్ - 1 చౌరస్తాలో ఈశ్వరి, భాస్కర్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "విన్నీ భాయ్" కిచెన్ ను మంగళవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వినూత్న రుచులను వినియోగదారులకు అందిస్తూ "విన్నీ భాయ్" కిచెన్ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బూర్గుబావి హన్మంత్ రావు, నాయకులు జైహింద్, బాబు గౌడ్, మహేందర్, విఘ్నేష్, శంకర్, శేఖర్, అల్లావుద్దీన్, విద్యా సాగర్, పాస్టర్లు జెర్మియా, క్రిస్టోఫర్, రాంకోటి నాయక్, సుమిత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధికి ప్రతీక గా నిలుపుతా

### కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,నవంబర్ 18 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గౌలిదోడి లో గల హ్యుందాయ్ సర్వీస్ సెంటర్ నుండి జయభేరి సహస్ర వరకు రూ.40.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం పనులకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి,పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ మరియు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గౌలిదొడ్డి ప్రాంతంలోని హ్యుందాయ్ సర్వీస్ సెంటర్ వద్ద వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ఐటీ కారిడార్ ప్రాంతంలో జనాభా మరియు రహదారి విస్తరణ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో,మౌలిక వసతుల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ నిర్మాణం పనుల పూర్తయ్యిన తర్వాత గౌలిదొడ్డిలో నీటి నిల్వ సమస్య గణనీయంగా తగ్గి ప్రజలకు పెద్ద ఉపశమనం కలుగుతుందన్నారు. శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని అన్ని అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు..సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ,కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు,రోడ్లు,కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా,అభివృద్ధే ధ్యేయంగా గత నాలుగున్నర సంవత్సరాలుగా కోట్లాది రూపాయల నిధులతో గచ్చిబౌలి డివిజన్ను మోడ్రన్ కార్పొరేషన్గా తీర్చిదిద్దామని,రానున్న రోజుల్లో కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలో ఆదర్శవంతమైన డివిజన్గా మారేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ శిరీష,ఏఈ రషీద్,సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్ ,ప్రసాద్,కిషన్,కృష్ణ,శ్రీశైలం,శ్రీను,డివిజన్ నాయకులు, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


## వీరెవ్వరు... వారెవ్వరు...!!

● ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ నేతలు ● కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఇస్తూ ఫోటోలకు ఫోజులు సిగ్గుచేటు ● ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారా? ● రాజకీయ ఒత్తిళ్లకు ఎన్నాళ్లు తలొగ్గుతారు? ● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంతు గౌడ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ సంక్షేమ పథకాల చెక్కులను లబ్ధిదారులకు అందివ్వడానికి కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్చార్జిలు వీరెవ్వరు... వారెవ్వరు... అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంతు గౌడ్ మీడియా సాక్షిగా ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం పత్రిక ప్రకటనలో తన ఆవేదన వెళ్లగక్కుతూ ప్రభుత్వ అధికారులను ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ నేతలు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఇస్తూ ఫోటోలకు ఫోజులు ఇవ్వడం సిగ్గుచేటు అని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారా? లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారా అని ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు ఇక్కడ ఉన్నట్టా లేనట్టా అని, ప్రజలకు వారు ఉన్నట్లు తెలియజేయాల్సిన బాధ్యత పై అధికారులకు ఉన్నది అని డిమాండ్ చేశారు. ఇలాంటి అర్థరహితమైన సంస్కృతిని ప్రజాక్షేత్రంలో, ప్రజాస్వామ్యంలో ఎట్టి పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీ ఉపేక్షించబోదని ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే పోరాటం ఉధృతం చేస్తామని, ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ప్రకటనలో తన డిమాండును వ్యక్తపరిచారు.

## "గాంధీ శిల్ప బజార్ హస్తకళ" ఉత్సవానికి సందర్శకుల నుండి అద్భుత స్పందన





**శేరిలింగంపల్లి,నవంబర్ 18 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న "గాంధీ శిల్ప బజార్" హస్తకళల ఉత్సవానికి సందర్శకుల నుండి మంచి స్పందన వస్తుంది. డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్,మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్,గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి సంయుక్త నిర్వహణ లో వివిధ రాష్ట్రాలకి చెందిన 100 హస్తకళా ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మంగళవారం సాయంత్రం లక్ష్మి సౌజన్య శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశా కౌతం,రామాయణ శబ్దం,మూషిక వాహన,చిదంబర స్తోత్రం,కొలువైతివారంగా సాయి, విఘ్న రాజాం భజే,శివాష్టకం,ముద్దుగారేయశోద,అదిగో అల్లదిగో,చక్కని తల్లికి,నెమలి నాట్యం,తిల్లాన అంశాలను దామిని,శ్రేష్ఠ,వైష్ణవి,తన్వి, అధ్య,అభిజ్ఞ,స్నిగ్ధ,హాన్విక, నిత్య,శ్రీనిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువులు వాణి రమణ,వరుణ్ మరియు రచయిత పై ఎం మూర్తి విచ్చేసి కళాకారులను అభినందించారు.

## తెలంగాణ రాష్టంలో రాష్ట్ర త్రోబాల్ సంబంధించిన కమిటీలు రద్దు.

### టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ అధ్యక్షులు సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, నవంబర్18(వార్తా ప్రభ)**:త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా తెలంగాణ రాష్టంలో త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ భవిష్యత్తు, పటిష్టత కొరకు త్వరలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలియజేస్తూ గతంలో ఉన్న త్రోబాల్ సంబంధించిన అన్ని కమిటీలను తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గా రద్దు చేయడం జరిగింది. త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అధ్యక్షులు రామన్ కుమార్ సాహ్ని, జనరల్ సెక్రటరీ గౌతమ్ కుమార్ సింగ్ సూచనలు, సహాయ సహకారాలతో తెలంగాణ క్రీడాకారుల పటిష్టత, భవిష్యత్తు కోసం రాష్ట్ర వ్యాప్తంగా త్రోబాల్ క్రీడాభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ఏళ్ల తరబడి జనరల్ బాడీ మీటింగ్లు జరగకపోవడం, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించకపోవడం, కార్యదర్శి ఏకపక్షంగా సభ్యులను తొలగించడం, అంకితభావంతో పనిచేసే సభ్యులను పక్కన పెట్టే ప్రయత్నాలు, క్రీడాకారుల సంక్షేమంపై దృష్టి పెట్టకపోవడం, క్రీడపై సాంకేతిక అవగాహన లేకపోవడం, అలాగే త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా టి ఎఫ్ ఐ నిబంధనలు పాటించకుండా అనుబంధ రుసుములు కూడా చెల్లించకపోవడం వంటి తీవ్రమైన అవకతవకలు జరుగుతున్నాయి అనే కారణాలతో కేంద్ర కమిటీ సూచనల మేరకు అన్ని కమిటీలను రద్దు చేయడం జరిగింది అని అన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్టంలో భవిష్యత్ లో త్రోబాల్ క్రీడాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారతో ముందుకు తీసుకుపోతామని టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం తెలిపారు.

## 28 న "మాహా చండీ యాగం " లో భక్తులు పాల్గొనండి.

### తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ఈ. ఓ. కిశోర్ కుమార్



**పెనుగంచిప్రోలు, నవంబర్ 18( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో ది.28-11-2025 న"మహా చండీ యాగం " నిర్వహించడం జరుగుతుందనీ, ఈ యాగం లో భక్తులు పాల్గొనవలసిందిగా దేవస్థానం ఈ ఓ.%ఉ% డిప్యూటీ కమిషనర్ కిశోర్ కుమార్ విజ్ఞప్తి చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రం 101 దేవాలయాలకు ప్రసిద్ధి చెందిన పెనుగంచిప్రోలు గ్రామంలో కొలువై ఉన్న శ్రీతిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రతినెల చివరలో వచ్చు అష్టమితిథిలో "శ్రీ మహా చండీయాగం" నిర్వహించబడుతున్నదన్నారు. ఆసక్తి, దైవభక్తి గల భక్తులు ఈ యొక్క" శ్రీ మహా చండీయాగం"లోపాల్గొని మీయొక్క పూజా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరడమైనది. టిక్కెట్ వేల రూ.1116 రూపాయలు మాత్రమే. కౌంటర్ నందు లభించును. భక్తుల గమనించి ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల కృపాకటాక్షాములు కలగాలని ఈవో కోరారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారిశ్రీ అమ్మవారి స్వామివార్లశేష వస్త్రం తీర్థ ప్రసాదములు మరియు అన్న ప్రసాదములు ఏర్పాటు చేయ బడుననీ తెలిపారు.

## చిన్న తాడినాడ పూర్వ విద్యార్థులను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే కామినేని.

### పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి చేసిన సాయాన్ని అభినందించిన ఎమ్మెల్యే.





**కలిదిండి నవంబర్ 18 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కలిదిండి మండలం, చిన్న తాడినాడ గ్రామంలోని జంపన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను మరింత ప్రత్యేకంగా మార్చారు. వేడుకల్లో భాగంగా, ఈ పాఠశాలలో చదివి ఇటీవల డీఎస్సీ లో ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానాలు పొందిన పూర్వ విద్యార్థులను డా. కామినేని శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా కృషి, పట్టుదలతో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో విజయాలు సాధించగలరని ఆయన ప్రసంగంలో పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం కొంతమంది పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయాన్ని ప్రకటించి పాఠశాల నిర్వహణకు అందించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ వేడుకలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కామన్వెల్త్ చెస్ ఛాంపియన్ షిప్ -2025లో కాంస్య పతకం సాధించిన ముసునూరి రోహిత్ ను అభినందించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని





**విజయవాడ పశ్చిమ నవంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మలేషియాలోని కౌలాలంపూర్ లో నవంబర్ 8 నుంచి 16 వరకు జరిగిన కామన్వెల్త్ చెస్ ఛాంపియన్ షిప్ -2025లో కాంస్య పతకం సాధించిన విజయవాడకు చెందిన చెస్ గ్రాండ్ మాస్టర్ ముసునూరి రోహిత్ లలిత్ బాబు ను ఎంపీ కేశినేని శివనాథ్ అభినందించారు. రోహిత్ లలిత్ బాబు ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ ను విజయవాడకు చెందిన ముసునూరి రోహిత్ లలిత్ బాబు తన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. 15కి పైగా దేశాలకు పాల్గొన్న కామన్వెల్త్ చెస్ ఛాంపియన్ షిప్ -2025లో 9 రౌండ్లలో 7 పాయింట్ల సాధించి కాంస్య పతకం కైవసం చేసుకున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ కి ముసునూరి రోహిత్ లలిత్ బాబు వివరించారు. రోహిత్ లలిత్ బాబు ప్రతిభ, కృషి యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తా - శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,నవంబర్ 18 (వార్తాప్రభ)**:కొండాపూర్ డివిజన్ పరిధిలోని జాగృతి కాలనీ లో రూ.2 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా ఏర్పాటు సెంట్రల్ లైటింగ్ ( విభాగీ వీధి దీపాలను ) కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జాగృతి కాలనీ లో రూ.2 లక్షల రూపాయల అంచనావ్యయం తో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ( విభాగీ వీధి దీపాలను ) ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, వీధి దీపాల ఏర్పాటు ద్వారా కాలనీ వాసులకు రోడ్డు పై వెళ్లే వాహనాలకు చీకటి సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రయాణం సాగేలా విధి దీపాలు దోహదపడతాయి అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. జాగృతి కాలనీ లో కొత్త శోభ వచ్చినది అని ,విధి దీపాల వెలుగులు,ప్రకాశవంతమైన కాంతులు కాలనీ లో విరాజిల్లుతూ కొత్త శోభను సంతరించుకుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా రాత్రి సమయంలో వాహన దారులకు,పాదచారులకు ఇబ్బందులు కలగకుండా తోడ్పడుతాయి అని,అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కొండాపూర్ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ లైట్ డిఈ కవిత,నాయకులు కాలనీ వాసులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి బొమ్మల తయారీలో నైపుణ్యం పెంచుకోవాలి

### - హస్త కళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ దక్షిణాది రాష్ట్రాల సంచాలకులు నాగ తులసీరావు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి బొమ్మల తయారీలో నైపుణ్యం పెంచుకుని అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ కు ఎగుమతి చేయాలని హస్త కళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ (ఈపీసీహెచ్) ఇండియా - దక్షిణాది రాష్ట్రాల సంచాలకులు కె.నాగ తులసీరావు సూచించారు. కొండపల్లి సొసైటీలో హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ, అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్ వారు నిర్వహిస్తున్న డిజైన్ అండ్ టెక్నాలజీ డెవలప్ మెంట్ రెండు నెలలు వర్క్ షాప్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపల్లి బొమ్మలను ప్రపంచ ప్రఖ్యాతి చెందిన బొమ్మలుగా ఎగుమతి దేశాలకు సిద్ధం చేయాలని కోరారు.

## ఘనంగా సకలమాలదారుల భిక్ష కార్యక్రమం..



గుడివాడ,నవంబర్ 18 (వార్తాప్రభ) : బంటుమిల్లి రోడ్ లో వేంచేసి ఉన్నటువంటి శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈరోజు హనుమాన్ భక్త బృందం వారి ఆధ్వర్యంలో హనుమాన్ మాలాదారులకు, సాంబశివ మాలాదారులకు, అయ్యప్ప స్వామి సకల మాలాదారులకు దేవస్థానం వచ్చు భక్తులకు భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. కార్తీకమాసం మూడవ మంగళవారం స్వాములకు మరియు భక్తులకు బిక్ష దాతలు రాజబోయిన వీరారాజు దంపతులు శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో బిక్ష ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం ఈ.ఓ. యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) మరియు గురుస్వాములు కూరాకుల బాబీ, కె. వీరబాబు, భక్త బృందంసభ్యులు ఏ. సురేష్, డి. రాజేంద్రప్రసాద్, పెనుగొండ ఫణికుమార్, పి. మురళి, శ్రీను, దిలీప్ మరియు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వదేశీ వస్తువులతో దేశ ఆర్థిక ప్రగతి పెంపు..

-గుడివాడ రూరల్ మం॥లో ఆత్మ నిర్బర్ భారత్ కార్యక్రమం నిర్వహణ..



గుడివాడ,నవంబర్ 18 (వార్తాప్రభ) : భారతీయ జనతా పార్టీ పూర్వ నాయకులు ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మార్గదర్శకత్వం లో కేంద్రా పార్టీ ఆదేశానుసారం ఆత్మ నిర్బర్ భారత్ కార్యక్రమాన్ని కృష్ణా జిల్లా గుడివాడ రూరల్ మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆపార్టీ నేతలు స్వదేశి వస్తువులు వాడకం వలన దేశ ఆర్థిక ప్రగతి పెంపొందించానికి ఉపయోగపడుతుంది అని చెబుతూ స్వదేశీ వస్తులనే వాడుదుము అని ప్రతిజ్ఞ చేయించి ప్రతిజ్ఞ పత్రాలు పై గుడివాడ రూరల్ మండలం లో ప్రతీ ఇంటి నుంచి సంతకాలు చెపించటం జరిగింది. ఈ కార్యక్రమం లో గుడివాడ రూరల్ మండల అధ్యక్షుడు దివి తేజ మాణిక్యం, సీనియర్ నాయకులు శీలం శంకర్ రావు, మండల జనరల్ సెక్రటరీ గుంటూరు సుబ్రమణ్యం, మాజీ జనరల్ సెక్రటరీ మేకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన గ్రంథాలయంలో వార్షికోత్సవ పోటీలు



హనుమాన్ జంక్షన్, నవంబర్ 18 (వార్తాప్రభ) : కానుమోలు శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు జడ్పీహెచ్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు వ్యాయామ పోటీలు ,చరిత్ర సాంస్కృతిక విద్యా విషయం సమకాలిన సామాజిక విషయాలపై జూనియర్స్ సీనియర్స్ విభాగంలో క్విజ్ పోటీలు శ్రీమతి పి చెల్లమ్మ క్విజ్ టీచర్ గా వ్యవహరించారు. మరియు ఎంపీపీ మోడల్ స్కూల్ నందు ప్రైమరీ బాల బాలికలకు మ్యూజికల్ చైర్స్, క్యారమ్స్ రన్నింగ్, తెలుగు పద్యాలు దేశభక్తి గీతాలు వంటి వివిధ ఆటలు జూనియర్ & సీనియర్ విభాగంగా పాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గన్నవరం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు చిన్నం శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలుగు తీయటానికి సాంకేతిపరంగా నిత్య విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలని, అలాగే దినపత్రికలు చదవడం ద్వారా సామాజికంగా ఎప్పటికప్పుడు జరిగే విషయాలు తెలుసుకోవచ్చని జనరల్ నాలెడ్జ్ ని కూడా పెంపొందించుకోవచ్చని ఎప్పుడో జరిగే విషయం తెలుసుకోవచ్చని గ్రంథ పఠనం ద్వారా జ్ఞాన సముపార్జన సాధ్యమని, విద్యార్థుల పఠన అభివృద్ధి కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమాలను పర్యవేక్షించిన రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్, గ్రంథ పాలకుడు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మాణానికి లక్షా పదహారు వేల రూపాయలు విరాళం



హనుమాన్ జంక్షన్,నవంబర్ 18 (వార్తాప్రభ) : బాపులపాడు గ్రామంలో నూతనముగా నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ హరి హర సుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మాణానికి బాపులపాడు గ్రామ వాస్తవ్యులు కీర్తి శేషులు శ్రీ శానంపూడి వెంకటరత్నం జ్ఞాపకార్థం వారి భార్య శానంపుడి ఝాన్సీ రాణి, వారి కుమారులు వెంకటేశ్వరావు, శ్రీమతి సౌజన్యలక్ష్మీ,మరియు వారి మనుమరాలు దీక్షిత , నేహా లు 116000/(అక్షరాల ఒక లక్షా పదహారు వేల రూపాయలు)విరాళంగా అందించారు. వారిని వారి కుటుంబాలను శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి వారు ఎల్లవేళలా రక్షిస్తూ ఉండాలని కోరుకుంటూ ఆలయ కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.



గుడివాడ స్థానిక అరవపేట, స్లాడర్‌పేట, చౌదరిపేట, చెంచు కాలనీ ప్రాంతాల్లో రోడ్లు మరియు డ్రైనేజీ అవుట్‌ఫ్లో పరిస్థితిని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలను కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చెంచు కాలనీ ప్రాంతంలో ఎదురవుతున్న డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంద్రాజు సాంబశివరావు, చేకూరు జగన్మోహనరావు, కడియాల గణేష్ పాల్గొన్నారు.

-గుడివాడ,నవంబర్ 18 (వార్తాప్రభ) :

## 3.96కోట్లతో బైపాస్ రోడ్ అభివృద్ధి -ఎమ్మెల్యే రాము

● బైపాస్ రోడ్డు అభివృద్ధి పనులపై ఆర్ & బి అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే..



గుడివాడ,నవంబర్ 18 (వార్తాప్రభ) : సిఆర్డీఏ మరియు రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ. 3.96 కోట్లతో గుడివాడ బైపాస్ రోడ్డును అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. రోడ్డు నిర్మాణంతో పాటుగా ఇరువైపులా సిసి డ్రైన్లు నిర్మించనున్నట్లు ఆయన చెప్పారు. బైపాస్ రోడ్డు అభివృద్ధిపై ఆర్ అండ్ బి శాఖ అధికారులతో మంగళవారం ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే రాము సమీక్షించారు. ఆలస్యం లేకుండా త్వరగతిన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆయన అధికారులకు సూచించారు. పూర్తి నిబంధనల ప్రకారంగా రోడ్డు నిర్మాణ పనులు జరగాలని పేర్కొన్న ఎమ్మెల్యే రాము కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులను ప్రారంభించడంలో ఆలస్యం వద్దని ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ. 2.50 కోట్లతో బైపాస్ రోడ్డును, సిఆర్డీఏ నిధులు రూ. 1. 46కోట్లతో రహదారికి ఇరువైపులా సిసి డ్రైన్లు నిర్మిస్తున్నామన్నారు. ఇటీవల 68 లక్షలతో రహదారికి మరమ్మతులు చేసిన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రహదారి సమస్య తిరిగి పునరావృతమైందన్నారు. సుదీర్ఘకాల బైపాస్ రోడ్డు సమస్య పరిష్కారానికి రహదారి నిర్మాణంతో పాటుగా, డ్రైనేజీ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి డి.ఈ కామేశ్వరరావు, కాంట్రాక్టర్ సతీష్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టౌన్, రూరల్ మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ లు టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## 8కోట్లతో గుడివాడ పట్టణంలో పలు అభివృద్ధి పనులు -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ,నవంబర్ 18 (వార్తాప్రభ) : గుడివాడ పట్టణ సమగ్ర అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రాధాన్యత ప్రకారం ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామని, గుడివాడలో మార్పు తీసుకురాడమే తన లక్ష్యమన్నారు. ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో పట్టణ అభివృద్ధిపై మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే రాము సోమవారం సాయంత్రం సమీక్షించారు. గుడివాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను కమిషనర్ మనోహర్ ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించేలా నియోజకవర్గంలో తీసుకున్న చర్యలను ఆర్డీఓ బాలసుబ్రమణ్యం ఎమ్మెల్యేకు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఐ లవ్ గుడివాడలో భాగంగా గుడివాడ పట్టణంలో గుర్తించిన ముఖ్య ప్రాంతాల్లో బ్యూటిఫుల్ కేషన్ పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. గుడివాడ అభివృద్ధికి మంజూరైన 8కోట్ల సి ఆర్ డి ఏ నిధులతో ఇప్పటికే పలు ప్రాంతాల్లో 3 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. మిగిలిన 5 కోట్ల నిధులతో సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో డ్రైన్లు, సీసీ రోడ్ల నిర్మాణాలకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని అతి త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ ఎం.ఈ. ప్రసాద్, మున్సిపల్ డి.ఈ. మరియు ఏ.ఈ. లు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం



గుడివాడ,నవంబర్ 18 (వార్తాప్రభ) : మత్తు పదార్థాలు, డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలని స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో డ్రగ్స్ వాడకం దుష్పరిణాలపై జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వన్ టౌన్ సి.ఐ. కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు తమ పిల్లల నడవడికను గమనిస్తూ ఉండాలని.. 15-25 ఏళ్ళలోపు యువత ఎక్కువగా బానిసలవుతున్నా రన్నారు. డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న భయంకర వ్యసనం అని డ్రగ్ ఇన్స్పెక్టర్ జయలక్ష్మి అన్నారు. డ్రగ్స్ వలన విచక్షణ కోల్పోయి ఏమి చేస్తున్నారో కూడా వారికి తెలియకుండా పోతుందని, దీనివలన విద్యార్థులు యొక్క బంగారు భవిష్యత్తు నాశనమైపోతుందని దీన్ని తరిమికొట్టాల్సిన భాధ్యత యువత, విద్యార్థులపై ఉందని ఆకర్ష ఫౌండేషన్ సైకాలజిస్ట్ జగదీష్ మరియు ఎన్.వై.కె.మెంబర్ ఎ.స్వేత తెలియజేసారు. డ్రగ్స్ మాఫియా సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్లు 1972 లేదా 112 ఫోన్ చేయాలని ఈగల్ టీం కృష్ణా జిల్లా వారు కోరారు. తల్లిదండ్రులు అధ్యాపకులు, విద్యార్థులు అందరూ కలసి మన సమాజమును డ్రగ్స్ రహిత సమాజముగా చేయాల్సిన బాధ్యతను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్ కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె.ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ, ఎన్.సి.సి.ఆఫీసర్ లెఫ్ట్ నెంట్ ఎం.డి.సలీమ్, ఎన్.ఎస్.ఎస్.ఆఫీసర్ ఎం.జేసుబాబు, అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'కవి సమ్మేళనం'తో సాహిత్యానికి పెద్దపీట.. సయ్యద్ గఫార్

● రాజేంద్రనగర్, చౌటపల్లి శాఖా గ్రంథాలయాల్లో ఉత్సాహంగా పోటీల నిర్వహణ..







గుడివాడ,నవంబర్ 18 (వార్తాప్రభ) : షా గులాబ్ చంద్ ప్రధమశ్రేణి శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కవిసమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక కార్యకర్త మరియు నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లో చిన్నారుల ప్రోత్సహించేందుకు పలు పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. అలాగే వారోత్సవాల్లో భాగంగా కవి సమ్మేళనం నిర్వహించి సాహిత్యానికి పెద్దపీట వేయటం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష వికాస సమితి సమన్వయకర్త డిఆర్బి ప్రసాద్ పలువురు కవులు వంగా శ్రీనివాస్, వసుద బసవేశ్వరరావు, కొమ్ముల సురేష్, చోడవరపు రూపా, లంకా సురేంద్ర, బి శ్రీనివాసరావు కిషోర్, గోపీనాథ్ తదితర కవులు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్ శాఖా గ్రంథాలయంలో.. :** 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పట్టణ పరిధిలోని రాజేంద్రనగర్ శాఖా గ్రంథాలయం నందు మంగళవారం ఉదయం 10 గంటలకు సీనియర్స్, జూనియర్స్‌కి వకృత్వ పోటీలు నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోన రామారావు, రిటైర్డ్ ఎంప్లాయ్ జి వెంకటేశ్వరరావు, గ్రంథాలయ నిర్వాహకురాలు పి శాంతి తదితరులు పాల్గొన్నారు.

**చౌటపల్లి గ్రామ శాఖా గ్రంథాలయంలో.. :** 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గుడివాడ మండలం లోని చౌటపల్లి గ్రేడ్ 3 శాఖా గ్రంథాలయం నందు విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటేషన్ మరియు 6, 7, 8, 9 జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులకు ఎస్పే రైటింగ్ కాంపిటేషన్స్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకుడు జి. రత్న చంద్ర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చోరీ జరిగిన సెల్ ఫోన్లు స్వాధీనం



నూజివీడు,నవంబర్ 18 (వార్తాప్రభ) : నూజివీడు పట్టణంలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో డి.ఎస్.పి కేవీవీ ఎన్ వి ప్రసాద్ మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. డీఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని చాట్రాయి లో ఈ ఏడాది అక్టోబర్ 16, 17 తేదీలలో సెల్ఫోన్ షాపు నందు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు బాధితులు ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదు మేరకు చాట్రాయి ఎస్సై రామకృష్ణ, నూజివీడు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రత్యేక బృందాలుగా విడిపోయి చోరీ జరిగిన సెల్ ఫోన్ల కోసం దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కేసు విచారణలో ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఉన్న విస్సన్నపేట పోలీస్ స్టేషన్ కు చెందిన పది సెల్ ఫోన్లు, చాట్రాయిలో చోరీ జరిగిన 25 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని ఏలూరు పాముల దెబ్బకు చెందిన ముంగిసాగర్ (19), మరో మైనారిటీ బాలుడు లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు సుమారు రెండు లక్షల రూపాయల విలువ చేసే సెల్ ఫోన్ లను చోరీ చేసిన వ్యక్తుల నుండి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసు చాకచక్యంగా చేదించడంలో నూజివీడు రూరల్ సీఐ కే రామకృష్ణ, చాట్రాయి ఎస్ఐ డి రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ జి శ్రీనివాసరావు, కానిస్టేబుల్ బాలాజీ, కే మునీంద్ర రావు, ఎం శ్రీనివాసులు, సిహెచ్ ప్రదీప్ లను డీఎస్పీ ప్రసాద్ అభినందించారు. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి కేసును చేదించినందుకు ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశంతో పోలీసు సిబ్బందికి రివార్డులు అందించనున్నట్లు వివరించారు.

## జి.కొండూరులో కార్తీక అన్న సమారాధన

-అన్నదానాన్ని ప్రారంభించిన జోగి రాజీవ్, రాష్ట్ర కార్యదర్శి వేములకొండ తిరుపతిరావు






జి.కొండూరు,నవంబర్ 18 (వార్తాప్రభ) : కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో వేములకొండ సాంబశివరావు అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం గుడిసెంటర్ లో 24వ కార్తీక అన్న సమారాధన (అన్నదాన) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదానం కార్యక్రమాన్ని మాజీ మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్, రాష్ట్ర కార్యదర్శి వేములకొండ తిరుపతిరావు ప్రారంభించారు. ముందుగా స్థానిక చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జి.కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ ,రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర , కెడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వేములకొండ రాంబాబు, ఏ ఎం సి మాజీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి , రాష్ట్ర సీనియర్ నాయకులు మేడపాటి నాగిరెడ్డి,రాష్ట్ర యస్.సి సెల్ కార్యదర్శి నల్లమోతు ప్రకాష్ ,జి.కొండూరు గ్రామ సర్పంచ్ మండల అరుణ,రాజపు మాధవి , ఈతకుల జగదీశ్ , చెన్నూరు సుబ్బారావు,స్వామి, పజ్జూరు తిరుపతి రావు, కో ఆప్షన్ సభ్యులు హుస్సేన్ ,నారే ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు వేములకొండ విష్ణు,నియోజకవర్గ, మండల, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతిలో అభివృద్ధి పరుగులు

### వివిధ సంస్థలకు భూ కేటాయింపులు పూర్తి




రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు పరుగులు పెట్టనున్నాయి. ప్రభుత్వంతో పాటు ప్రైవేటు సంస్థలూ నిర్మాణాలు చేపట్టనున్నాయి. కార్యాలయాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయింపుల ప్రక్రియ పూర్తి చేసింది. పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలు, జాతీయ స్థాయి సంస్థలు, జాతీయ బ్యాంకుల కార్యాలయాలకు త్వరలో భూమి పూజ చేయనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా చర్యలు తీసుకుంటోంది. రాజధాని ప్రాంతంలోని అభివృద్ధి పరుగులు పెట్టించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. ఇప్పటికే ప్రభుత్వ భవనాలు, నివాస సముదాయాల భవనాల పనులు శరవేగంగా జరుగుతుండగా ప్రైవేటు సంస్థలు, జాతీయ స్థాయి ఇన్స్టిట్యూషన్ల భవనాలు, బ్యాంకుల రీజినల్ కార్యాలయాల నిర్మాణాలు చేపట్టేందుకు వీలుగా వారికి భూ కేటాయింపులు చేస్తూ కీలక ఉత్తర్వులు విడుదల చేసింది. రాజధానిలో పలు ప్రతిష్టాత్మక సంస్థలకు భూ కేటాయింపులు చేసేందుకు కేబినెట్ సబ్ కమిటీ వేయగా మంత్రులు చేసిన సిఫార్సుల మేరకు భూముల కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

**భూమి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ :** సీఆర్డీఏలోని వివిధ గ్రామాల పరిధిలో ఆయా సంస్థల కార్యాలయాలు, భవనాల నిర్మాణాలకు భూ కేటాయింపులు చేశారు. అమరావతిలో కొత్తగా 11 ప్రతిష్టాత్మక సంస్థలకు 49.50 ఎకరాల భూమి కేటాయించారు. ఇంటర్నేషనల్ స్కూళ్లు, ప్రసిద్ధ సంస్థలు, బ్యాంకులు, జ్యుడీషియల్ అకాడమీ, ఎన్ ఏ సి కి భూమి కేటాయించారు. బాసిల్ ఉడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు ఎకరం రూ.50 లక్షల చొప్పున 4 ఎకరాలు భూమి కేటాయించారు. సెయింట్ మోరీస్ స్కూల్‌కు ఎకరం రూ.50 లక్షల చొప్పున 7.97 ఎకరాలు భూమి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీఐఐ గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్‌కు 60 ఏళ్లకు లీజు ప్రాతిపదికన 15 ఎకరాలు ఇచ్చారు. కంట్రోలర్ ఆడిటర్ జనరల్‌కు 5 ఎకరాలు, NTPCకి ఎకరంన్నర భూమి ఇచ్చారు. జ్యూడిషియల్ అకాడమి కోసం 4.83 ఎకరాలు, కేంద్ర ప్రభుత్వ ప్లానిటోరియానికు 5 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఐఓబీ, పీఎన్బీ, ఐడీబీఐ బ్యాంకులకు 0.40 సెంట్లు చొప్పున స్థలం కేటాయించారు. నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఎన్ ఏ సి కి ఐదు ఎకరాలు భూమి ఇచ్చారు. ఇవన్నీ వీలైనంత త్వరగా నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

**భూ కేటాయింపుల్లో స్వల్ప మార్పులు :** కొత్తగా భూ కేటాయింపులతో పాటు 2014-19 మధ్యలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో భూములిచ్చిన పలుసంస్థలకు భూ కేటాయింపులనూ మంత్రివర్గం సమీక్షించింది. రాజధానిలో భవనాల నిర్మాణానికి ఆసక్తిగా ఉన్న సంస్థలతో మరోసారి ప్రతిపాదనలు తీసుకున్న మంత్రివర్గ ఉపసంఘం వారు కోరిన విధంగా భూ కేటాయింపుల్లో స్వల్ప మార్పులు చేస్తూ కేటాయించారు. ఆరు సంస్థలిచ్చిన ప్రతిపాదనల మేరకు 67.4 ఎకరాలను 42.30 ఎకరాలకు కుదించారు. హైదరాబాద్ ఎడ్యుకేషనల్ అకాడమీ ద్వారా నిర్వహించే ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్కు 8 ఎకరాలు కేటాయించారు. బీపీసీఎల్ కార్యాలయానికి 1.34 ఎకరాలు ఇచ్చారు. ఐఆర్సీటీసీకి గతంలో ఎకరా భూమి ఇవ్వగా దానిని 2 ఎకరాలకు పెంచారు. ఏపీహెచ్ఆర్డీఐకు 10 ఎకరాలు భూమి ఇచ్చారు. ప్రైవేటు సంస్థ ఎక్స్ ఎల్ ఆర్ ఐ కి 11.79 ఎకరాలు కేటాయించారు. హడ్కోకు 9.17 ఎకరాలు ఇచ్చారు. 8 సంస్థల రెసిడెన్షియల్ కాంప్లెక్సుకు గతంలో 32.65 ఎకరాలు ఇవ్వగా ప్రస్తుతం సంస్థలు కోరినట్లుగా 12.66 ఎకరాలకు కుదిస్తూ కేటాయించారు. ఆరు సంస్థలకు గతంలో కేటాయించిన భూమిని 13.1 ఎకరాల నుంచి 16.19 ఎకరాలకు పెంచారు. ఆయా సంస్థలకు భూములు రాయితీపై, లీజు ప్రాతిపదికన కేటాయిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూములు కేటాయించిన సంస్థలు వేగంగా నిర్మాణాలు పూర్తి చేసి కార్యకలాపాలు చేసేలా తదుపరి చర్యలు తీసుకోవాలని సి ఆర్ డి ఏ కమిషనర్ను రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది.

**ఓఆర్ఆర్ నిర్మాణంలో కీలక అడుగు :** అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో కీలక అడుగు పడింది. పల్నాడు జిల్లాలో గ్రామాలు, సర్వే నెంబర్లతో కేంద్రం గెజిట్ ప్రచురించింది. అమరావతి ఔటర్ రింగ్‌రోడ్ నిర్మాణానికి జిల్లాల వారీగా భూసేకరణకు కేంద్రం గెజిట్‌లు ప్రచురిస్తోంది. తొలుత పల్నాడు జిల్లాలోని ఆయా మండలాలు, గ్రామాలు, సర్వే నంబర్లు, రైతుల పేర్లతో గెజిట్‌ను ప్రచురించింది. ఓఆర్ఆర్ ప్రాజెక్ట్‌కు భూసేకరణ చేయనున్నామని ఆయా సర్వే నంబర్లలో భూమి అవసరమవుతుందని తెలిపేలా గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. పల్నాడు జిల్లాలోని 2 మండలాల్లో ఉన్న 12 గ్రామాల పరిధిలో చేపట్టబోయే భూసేకరణకు సంబంధించిన వివరాలు అందులో ఉన్నాయి. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు 1-2 రోజుల్లో గెజిట్‌ను ప్రకటన రూపంలో పత్రికల్లో ఇవ్వనున్నారు. కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దారు కార్యాలయాల్లోనూ కాపీలను అందుబాటులోకి తేనున్నారు. అభ్యంతరాలు ఉంటే 21 రోజుల్లో భూసేకరణ అధికారికి తెలియజేస్తే పరిశీలించి నిర్ణయం తీసుకోనున్నారు. అమరావతి ఓఆర్ఆర్ 6 వరుసలతో 190 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు. ఓఆర్ఆర్‌లో తెనాలి సమీపంలోని నందివెలుగు నుంచి చెన్నై-కోల్‌కతా హైవేలో కాజా వరకు 17.5 కిలోమీటర్ల ఓ లింక్ రోడ్డు, నారాకోడూరు నుంచి గుంటూరు శివారులోని బుడంపాడు వరకు 5.5 కిలోమీటర్ల మరో లింక్‌రోడ్డు నిర్మిస్తారు.



-ఇస్కా రాజేష్ బాబు, సీనియర్ జర్నలిస్ట్, 93973 99298

## అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మాణానికి లక్షా పదహారు వేల రూపాయలు విరాళం



హనుమాన్ జంక్షన్,నవంబర్ 18 (వార్తాప్రభ) : బాపులపాడు గ్రామంలో నూతనముగా నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ హరి హర సుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మాణానికి బాపులపాడు గ్రామ వాస్తవ్యులు కీర్తి శేషులు శ్రీ శానంపూడి వెంకటరత్నం జ్ఞాపకార్థం వారి భార్య శానంపుడి ఝాన్సీ రాణి, వారి కుమారులు వెంకటేశ్వరావు, శ్రీమతి సౌజన్యలక్ష్మీ,మరియు వారి మనుమరాలు దీక్షిత , నేహా లు 116000/(అక్షరాల ఒక లక్షా పదహారు వేల రూపాయలు)విరాళంగా అందించారు. వారిని వారి కుటుంబాలను శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి వారు ఎల్లవేళలా రక్షిస్తూ ఉండాలని కోరుకుంటూ ఆలయ కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

# పెండింగ్ లో ఉన్న పత్రికల ఎంప్యానేల్మెంట్ ను తక్షణమే పూర్తి చేయండి

● ఆంధ్ర ప్రదేశ్ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ వినతి ● స్మాల్ పత్రికల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్





**విజయవాడ, నవంబర్ 18 (వార్తాప్రభ) :** సమాచార పౌర సంబంధాల శాఖలో ఎంప్యానల్ మెంట్ కలిగిన స్మాల్ దినపత్రికల సమస్యలు పరిష్కరించాలని అసోసియేషన్ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. ఈ మేరకు విజయవాడలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాలులో సోమవారం జరిగిన సమావేశంలో పలు తీర్మానాలను చేశారు. గత సంవత్సరంలో కన్నుమూసిన నేతాజీ శర్మ, హేలాపూరి న్యూస్ విజయ్ కుమార్ లకు నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ ఎడిటర్ సూరంపూడి వీరభద్రరావు ,అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి .సత్యనారాయణ ,ఉపాధ్యక్షులు వల్లూరు ప్రసాద్ కుమార్, నందిగాం కోటేశ్వరరావు, కార్యదర్శులు ఎం .శ్రీనివాస రావు, దొండా రమేష్ , ఆర్గనైజర్ సెక్రెటరీ మారుతి రావు , బి. విజయ కుమారి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దినపత్రికల అభివృద్దే లక్ష్యంగా అసోసియేషన్ ఏర్పడిందని ఎన్నో విజయాలు సాధించామని తెలిపారు. అసోసియేషన్ కృషి వల్ల గత సంవత్సర కాలంగా క్రమం తప్పకుండా యాడ్స్ విడుదల జరుగుతోందని పేర్కొన్నారు. ఇటీవల విడుదల ప్రెస్ అక్రిడేషన్ల జీవో84/2025 వల్ల కొన్ని స్మాల్ పేపర్లకు అక్రిడేషన్లు పెరిగినప్పటికీ ,మరికొన్నింటికీ తగ్గించడం తగదన్నారు. రేట్ కార్డు ప్రకారం విడుదల లేదా స్లాబ్ రేటు పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు .పెండింగ్ లో ఉన్న ఎంప్యానల్డ్ ఫైళ్లను పరిష్కరించాలని, కొత్త వాటికి అవకాశం కల్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా సంవత్సర కాలంగా స్మాల్ పత్రికలకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సమాచార శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలతకు అందజేశారు. నాన్ ఎంప్యానెల్ పత్రికలకు ,పిరియాడికల్స్ తగినన్ని యాడ్స్ విడుదల చేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు చింతాడ అప్పలనాయుడు,తిరుమల రావు, బెనర్జీ,ఎన్ . వి.ప్రసాద్, మెట్ట కృష్ణారావు, ఎం శ్రీనివాసులు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త నాగులూరు లో "బిందు హాస్పిటల్ సీజ్"

## వార్తాప్రభ 'ఎఫెక్ట్'







**విజయవాడ,నవంబర్ 18 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,రెడ్డిగూడెం మండల పరిధిలోని కొత్త నాగులూరు గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న బిందు హాస్పిటల్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.సుహాసిని సీజ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నెల అనగా 14 నవంబర్ 2025 న వార్తా ప్రభ దినపత్రికలో ప్రచురించిన " కొత్త నాగులూరులో ఆర్ఎంపీ ల మాయాజాలం" కథనానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుహాసిని స్పందించారు. వెంటనే కొత్త నాగులూరులో బిందు హాస్పిటల్ ను తనిఖీ చేసి పూర్తి వివరాలు అందించాల్సిందిగా రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారికి ఆదేశాలు జారీ చేశారు.అధికారుల తనిఖీ లో బిందు హాస్పిటల్ నిబంధనలకు విరుద్దంగా నడుపుతున్నట్లు గుర్తించారు.బిందు హాస్పిటల్ పేరుతో అనుమతులు ఉండగా, దీనికి బిందు క్లినిక్ పేరుపెట్టి ఆర్ఎంపి లు నడుపుతు న్నారని,క్లినిక్లలో ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సి ఉండగా, సెలైన్ ఎక్కిస్తున్న దృశ్యాలు కన్పించాయి. వాటిల్లో మెడికల్ దుకాణాలను కూడా నడిపిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది.పరిధి కి మించి ఆర్ఎంపి లు రోగులకు ఖరీదైన వైద్యం చేస్తున్నారని,రక్త పరీక్షలు కూడా చేస్తున్నారని, క్లీనిక్ లో ఫార్మసిస్ట్ లేకుండానే మెడికల్ షాపు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించి సంబంధిత నివేదికను డి ఎం అండ్ హెచ్ వో కి అందించడం జరిగింది.దీంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తిరిగి ఆదేశాలు ఇచ్చే వరకు తాత్కాలికంగా బిందు హాస్పిటల్ ను మూసి వేయాల్సిందిగా ఆదేశించారు.రెడ్డిగూడెం పి హెచ్ సి వైద్యధికారి మణిబాబు డిఎం అండ్ హెచ్ వో ఆదేశాల మేరకు మంగళవారం బిందు హాస్పిటల్ ను తాత్కాలికంగా క్లోజ్ చేయించారు.

# ఆహారపు అలవాట్ల మార్పుతో ఊబకాయాన్ని అధిగమించవచ్చు - డాక్టర్ వై.అమూల్య




**విజయవాడ,నవంబర్ 18 (వార్తాప్రభ) :** "ఆధునిక యుగంలో చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ళ వరకు ఊబకాయం ఒక పెద్ద సమస్యగా మారింది. జీవన శైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లలో మార్పులతో ఊబకాయం సమస్యని అధిగమించ వచ్చు. ఊబకాయం సమస్యని అధిగమించకపోతే అదొక పెద్ద ఆరోగ్య సమస్యగా మారుతుంది" అని ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డా॥ వై. అమూల్య పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హోమ్లో డా॥సమరం అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆమె "స్వల్పందంగా బరువు తగ్గడం కష్టమా?" అంశంపై ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఆహారపు అలవాట్లు, జీవనశైలి విషయంలో శ్రద్ధ వహించకపోవడమే ఊబకాయానికి ప్రధాన కారణం అన్నారు. ఊబకాయాన్ని తగ్గించుకునే విషయంలో చాలామంది చాలా కష్టమైన విషయం అనుకుంటారు. కానీ ఊబకాయం విషయంలో అవగాహన ఉంటే దాన్ని తేలికగా నివారించు కోవచ్చు, ఆరోగ్యంగా ఉండవచ్చు. మన శరీరం సహజంగానే బరువు నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. శరీరంలో మెటబాలిక్ అడా ప్టేషన్ అనే వ్యవస్థ ఉంటుందని, బరువు తగ్గే ప్రయత్నంలో మన శరీరం కేలరీలు బ్యాలెన్స్ నియంత్రిస్తుందన్నారు. సాధారణంగా జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ల అలవాటు పడిపోయి అవి తినడం ఉండలేకపోవడంతో బరువు పెరిగిపోవడం ఉంటుందన్నారు. ఇటువంటివాళ్ళు అటువంటి మానసిక స్థితిని మార్చుకుంటే బరువు తగ్గడం అతి సులభం అన్నారు. అధికంగా భుజించడం, ఫ్యాటీ ఫుడ్ తీసుకోవడం, తీపి పదార్థాలు తినడం, వ్యాయామం లేకపోవడం ఊబకాయానికి ప్రధాన కారణం అన్నారు. వీటికి దూరంగా ఉన్నట్లయితే ఊబకాయం తేలికగా తగ్గించు కోవచ్చని అన్నారు. ఆధునిక యుగంలో మానసిక ఆందోళన, వత్తిడి, నిరాశ వంటి భావోద్వేగాలు మనిషిని అతిగా కృంగదీస్తున్నాయని, అలాగే జయాపజయాలు, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని, వీటి వల్ల అధికంగా తినే అలవాటు ఏర్పడుతుందని, దాన్ని గుర్తించి నియంత్రించుకున్నట్లయితే బరువు తగ్గడం అతి సులువు అన్నారు. బరువు స్వల్పందంగా వారం రోజుల్లోనో, నెల రోజుల్లోనో తగ్గాలనుకుంటారని, అలా జరగదని, వారానికి ఒకటి, ఒకటిన్నర కిలోల కంటే తగ్గడం ఆరోగ్యకరం కాదని అన్నారు. బరువు తగ్గడం నిదానంగానూ, ఓ పద్ధతిగానూ ఉంటేనే అది నిలకడగా ఉంటుందన్నారు. వ్యక్తిగత శరీర నిర్మాణం, ఆరోగ్య స్థితిని బట్టి సరైన బరువు తగ్గింపు ప్రణాళిక ఏర్పరచుకోవాలన్నారు. తగినంత నిద్రలేకపోవడం, థైరాయిడ్ సమస్య ఉండటం, ఇన్సులిన్ రెసిస్టెన్స్, పి.సి.ఓ.డి. వంటి హార్మోన్ల సమస్యలు ఉన్నట్లయితే బరువు తగ్గడం మరింత క్లిష్టం, ఆలస్యం అవుతాయన్నారు. బరువు తగ్గడం విషయంలో మందులు వాడటంకంటే ముందుగా జీవనశైలిలో మార్పులు, ఆహారంలో మార్పులు పాటించడం అవసరం అన్నారు. రోజుకి కనీసం అరగంట, గంట శారీరక వ్యాయామం, కూరగాయలు, ప్రొటీన్లు, తక్కువ సుగరు ఉండే సమతుల ఆహారం తీసుకోవడం, రోజుకి 7 నుండి8గంటలు నిద్రపోవడం, భావోద్వేగాలని నియంత్రించుకోవడం, కుటుంబ సభ్యులతో చక్కగా, సామరస్యంగా కబుర్లు చెప్పుకోవడం, వైద్య నిపుణుడి సలహా మేరకు డైట్, ఫిట్నెస్ ప్లాన్ పొందడం అవసరం అన్నారు. స్వల్పందంగా బరువు తగ్గడం కష్టమైనప్పటికీ నిరంతర పట్టుదల, సానుకూల దృక్పథం ఉంటే తప్పకుండా సాధ్యమే అన్నారు. ఊబకాయం నియంత్రణ విషయంలో ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన అవసరం అన్నారు. సదస్సులో పలువురు అడిగిన ప్రశ్నలకు ఆమె సందేహ నివృత్తి చేసారు.

# మోపిదేవి సుబ్బారాయుడి సేవలో మంత్రి కొల్లు రవీంద్ర





**మోపిదేవి/అవనిగడ్డ,నవంబర్ 18 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా, మోపిదేవి గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మరియు గనులు ,భూగర్భ శాస్త్ర శాఖామంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం దర్శించుకున్నారు. దేవస్థానానికి విచ్చేసిన మంత్రి రవీంద్రకు ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి రవీంద్ర ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి మొక్కుబడులు చెల్లించుకుని, గర్భాలయంలో కొలువుదీరిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి సంబంధించిన విశిష్ట అర్చనలు, ఆశీర్వచనాలు అందించారు. తరువాత ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు మంత్రి రవీంద్రను ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రసాదాలను ,శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం యొక్క చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ప్రశంసించారు, ప్రజల అభ్యుదయానికి స్వామివారి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

**స్వామివారిని దర్శించుకున్న విశ్రాంత కలెక్టర్ లక్ష్మీకాంతం దంపతులు..** శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కృష్ణాజిల్లా మాజీ కలెక్టర్,వైస్ ఛైర్మన్ ఇనో రప్ ఇండియా సెంటర్ ఫర్ బిజినెస్ ఇండస్ట్రీస్ ఎల్ అండ్ ఎం స్టార్ట్ అప్ డైరెక్టర్ లక్ష్మీకాంతం దంపతులు దర్శించుకున్నారు.పూజా కార్యక్రమాల అనంతరం వీరికి ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు , అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, ఆశీస్సులు చిత్రపటాన్ని అందించారు.

# సి.యం. కడప జిల్లా పర్యటన ను విజయవంతం చేయండి

## –జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి





(సి.రాజా రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)

**వై ఎస్ ఆర్ కడప, నవంబర్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సమావేశపు మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు,డిఆర్వో విశ్వేశ్వర నాయుడు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నవంబర్ 19 న పిఎం కిసాన్ పథకం- అన్నదాత సుఖీభవ రెండవ విడత లో భాగంగా రైతుల ఖాతాలలో నగదు జమ చేయనున్నాయి.. ఈ కార్యక్రమం నకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు వై ఎస్ ఆర్ కడప జిల్లా కమలాపురం నియోజకవం-గ్గం పెండ్లిమర్రి మండలం లో పాల్గొన నున్నారని తెలిపారు.... నవంబర్ 19 న కార్యక్రమం లో...మొదట రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ కడప విమానాశ్రయం నకు చేరుకొని హెలికాప్టర్ ద్వారా పెండ్లి మర్రి కి చేరుకొని తదుపరి ముఖ్యమంత్రి గ్రోమోరు ఎరువుల దుకాణం లో రైతులతో ముఖాముఖి,అనంతరం రచ్చ బండ వద్ద దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగం ను వర్చువల్ విధానంలో రైతులతో కలిసి పాల్గొన్న అనంతరం రైతులతో ముఖాముఖి లో పాల్గొన నున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబంధితాధికారులు చర్యలుచేపట్టాలన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలన న్నారు. ముఖ్యమంత్రి పర్యటన లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన లో భాగంగా విధులుకేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాలల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.భద్రతా,పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు,ఫైర్,ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటు లో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు.హెలిప్యాడ్, రచ్చబండ వద్ద ఇంటర్నెట్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని డి పి ఓ ను ఆదేశించారు. సుందరీకరణ పనులు మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్,అర్జీల స్వీకరణ లకు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు లో భాగంగా పటిష్ట బ్యారికేడింగ్ వ్యవస్థను ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో..సి ఎం ఓ భద్రతాధికారి కృష్ణారావు, డ్వామా,డి ఆర్ డి ఏ,మెప్మా పీడీ లు ఆదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి,కిరణ్ కుమార్, కడప,జమ్మలమడుగు, బద్వేలు,పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఎర్విన్, సాయి శ్రీ, చంద్ర మోహన్,చిన్నయ్య, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, జెడ్పీ సీఈఓ ఓబులమ్మ, పోలీసు, ఫైర్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్స్

● యూ జి సి అనుమతి వచ్చిన వెంటనే నోటిఫికేషన్ ● 40 వేల మందికి అడ్మిషన్స్ ● వి సి.విజయభాస్కరరావు




**అమరావతి,నవంబర్ 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్ల ప్రక్రియను త్వరలోనే చేపడతామని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ విజయభాస్కరరావు తెలిపారు .యూజీసీ అనుమతి కోసం చూస్తున్నామని అనుమతి వచ్చిన వెంటనే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కొత్తగా ఈ ఏడాది నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటు చేసే ప్రక్రియ ప్రారంభమైందని ఆయన వివరించారు రాష్ట్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో మొదటిసారిగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలిలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. విజయభాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని అభివృద్ధి పథంలో నడపడానికి కావలసిన అన్ని రకాల చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ దిశగా ఓపెన్ యూనివర్సిటీలో పనిచేసే అధికారులు, సిబ్బంది అందరూ తమ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని 76 ఓపెన్ యూనివర్సిటీ సెంటర్లలో టీచింగ్ స్టాఫ్, యూనివర్సిటీ సిబ్బంది వివరాలు ఇప్పటికే తీసుకున్నామని వీటిని పూర్తిస్థాయిలో కంప్యూటరీకరణ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా 40 వేల మంది విద్యార్థులు వివిధ రకాల కోర్సులను అభ్యసిస్తారని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఉపయుక్తమైన కోర్సులు, మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులు ,ఉపాధి కల్పించే కోర్సులను ఎంపిక చేసి అవసరమైన మేరకు యూజీసీ అనుమతులు తీసుకొని ఆయా కొత్త కోర్సులు కూడా ప్రవేశపెట్టడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా అనేకమంది ఇప్పటికే ఉన్నత విద్యావంతులు అయ్యారని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ద్వారా మరింత ఎక్కువ సేవలు అందించి ఎక్కువమందికి మెరుగైన కోర్సులు అందించడమే లక్ష్యంగా ముందుకెళదామని ఆయన పిలుపునిచ్చారు ..ఈ సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది కి కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా ఇప్పటికే చర్యలు చేపట్టామని విజయభాస్కరరావు తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూర విద్యలో అనేక ప్రయోగాలు చేసి మారుమూల గ్రామాల్లో ఉన్న వారికి కూడా ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పించిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని మరింతగా అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డి డాక్టర్ వెలగా జోషి ,డిప్యూటీ డైరెక్టర్ అజంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలు....





**నూజివీడు,నవంబర్ 18 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణంలోని ఎస్ఆర్ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నూజివీడు ప్రథమ శ్రేణి గ్రంథాలయం లో "స్వాతంత్రోద్యమంలో మహిళల పాత్ర "అన్న అంశం పై కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచనపోటిలు నిర్వహించడమైనది. ఈ పోటీలకు శారద జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల,వాగ్దేవి జూనియర్ కళాశాల,తదితర కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించారు, ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు 20 తేదీ బహుమతులు అందజేయబడును ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ సిబ్బంది పర్యవేక్షణ చేశారు.

# ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

## ఘనంగా సర్దార్ @150 యూనిటీ మార్చ్" ర్యాలీ







**ఏలూరు (పి.ఐ.బి.),నవంబర్ 18 (వార్తాప్రభ) :** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ అన్నారు. మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) ఏలురూ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం"సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్" ర్యాలీలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ సమైక్య దినోత్సవం)లో భాగంగా ర్యాలీని ఏలూరు ఇండోర్ స్టేడియం నుండి పాత బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున సాగింది.ఏలూరు జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఏలూరు ఇండోర్ స్టేడియం నందు జరిగిన సమావేశంలో అతిధులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేశ చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు స్వర్ణాక్షరాలతో లిఖించవచ్చని అన్నారు. వల్లభాయ్ పటేల్ ను ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా కీర్తించడం జరిగిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం దేశ ఐక్యతను సాధించిన మహానేతగా ఆయనకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. మై భారత్ ఏలూరు జిల్లా యువ అధికారి సుంకర రాము మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేవలం నాయకుడే కాదని, దేశ ఐక్యతకు చిహ్నం అన్నారు. ధైర్యం, దేశభక్తికి ప్రతీక అని, ఆయన త్యాగం, కర్తవ్య నిబద్ధత, దృఢ సంకల్పం భారత యువతకు ప్రేరణ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నక్క సూర్యచంద్రరావు రాహుల్ జడ్పీ సీఈవో యువజన సర్వీసుల శాఖ సీఈవో ప్రభాకర్ మరియు ఇతర అధికారులు యువత ఎన్సిసి స్టూడెంట్స్ మరియు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188